


# భారత్ ప్రతినిధి

తెలుగు దిన పత్రిక








సంపుటి: 3 సంచిక: 288 పేజీలు: 8 సంపాదకులు: రోళ్ళ రఘునాథ్ రెడ్డి ప్రచురణ: గుంటూరు మంగళవారం, 11 ఆగస్టు 2026 వెల: 2 రూ/- RNI No: APTEL/2023/88990

VOLUME: 3 ISSUE: 288 PAGES: 8 EDITOR: ROLLA RAGHUNATH REDDY PUBLISHED: GUNTUR TUESDAY, 11 AUGUST 2026 PRICE: 2 Rs/- BHARATH PRATHINIDHI




## డబుల్ ఇంజన్ స్పీడుతో ముందుకెళ్తున్నాం

- వైకాపాలా కాకుండా అభివృద్ధికే పెద్దపీట వేస్తున్నాం
- రౌడీలను, గంజాయి బ్యాచ్‌లను కఠినంగా అణిచివేస్తాం
- కలిదిండి సభలో సిఎం చంద్రబాబు ఉద్ఘాటన

రౌడీలను, గంజాయి బ్యాచ్‌లను అణిచివేస్తామని హెచ్చరించారు. ఒకప్పుడు కరెంటు లేని పరిస్థితి నుంచి ఈ రోజు సోలార్ పవర్ తయారు చేసుకునే పరిస్థితికి వచ్చామని తెలిపారు. ఏపీని స్వర్ణాంధ్రగా మార్చే క్రమంలో అడ్డు వచ్చేవారికి సహాయ నిరాకరణ చేయాలని అన్నారు. ఈ ఏడాది 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఆ రోజు రాష్టాన్ని స్వర్ణాంధ్రగా మార్చడానికి ఒక సంకల్పం చేసుకోవాలని పిలుపునిచ్చారు





## డీఎస్సీ అక్రమాలను నిలదీస్తూ వైఎస్సార్‌సీపీ నిరసన

- పలు చోట్ల లాఠీఛార్జీలు చేయడంపై ఆందోళన
- ఎక్కడికక్కడే నేతలను అడ్డుకున్న పోలీసులు

డీఎస్సీ నియమకాల్లో జరిగిన అవినీతికి నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయడం, ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు కోరుతూ అభ్యర్థులు, డీఎస్సీ సంఘాలతో వైఎస్సార్‌సీపీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పలుచోట్ల పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ర్యాలీలు, నిరసనలకు అనుమతి లేదంటూ అడ్డుకునే ప్రయత్నం చేశారు. పులివెందులలో పోలీసులు దౌర్జన్యకాండకు పాల్పడ్డారు.

## గ్లోబల్ పర్యాటక పటంలో ఆంధ్రప్రదేశ్



రాష్ట్రంలో అపారమైన పర్యాటక అవకాశాలు ఉన్నాయని, అధ్యాత్మిక, సాంస్కృతిక, చారిత్రక, తీరప్రాంత, ప్రకృతి, వెల్నెస్, క్రూయిజ్ టూరిజం విరాజిల్లుతోందన్నారు. కేంద్ర సహకారంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్ర పర్యాటకాభివృద్ధిని వివరిస్తూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెట్టుబడిదారుల అనుకూల పర్యాటక విధానాలు, మెరుగైన రవాణా వసతులను ఉపయోగించుకొని రాష్ట్రానికి వచ్చే పర్యాటకుల సంఖ్య, వారి బస సమయం మరియు ఖర్చును పెంచేలా వినూత్న టూర్ ప్లాన్లు, డెస్టినేషన్ ఆధారిత, అనుభవపూర్వక, సర్క్యూట్ ఆధారిత పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని దేశ విదేశీ టూర్ ఆపరేటర్లను మంత్రి దుర్గేష్

- ఏపీ పర్యాటక రంగ అభివృద్ధికి గ్లోబల్ టూర్ ఆపరేటర్లు భాగస్వాములు కావాలని మంత్రి దుర్గేష్ పిలుపు
- గోదావరి పుష్కరాలు-2027 కు అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం
- ఏపీలో పర్యాటక అవకాశాలపై ఐపటీఓ సమావేశంలో ప్రత్యేక చర్చ
- పుష్కరాల నాటికి ఆధ్యాత్మిక సర్క్యూట్లు, పంచారామ క్షేత్రాల దర్శనం,
- సెప్టెంబరు 10 నుండి 13 వరకు విశాఖపట్నంలో ఐపటీఓ వార్షిక సదస్సు




## పొగాకు రైతులకు ప్రభుత్వం అండ

- వడ్డీలేని రుణంగా 50 వేల చొప్పున అందిస్తాం
- పొగాకు సాగు 80 మిలియన్ కిలోలకు కట్టడి చేయాలని నిర్ణయం
- టొబాకో బోర్డు కార్యాలయంలో సమీక్షలో మంత్రి అచ్చన్నాయుడు



## బంగారం దిగుమతులపై సుంకాల పెంపు నిర్ణయం

మూడు నెలల్లోనే రూ.10,463 కోట్ల కస్టమ్స్ ఆదాయం



## ఢిల్లీ కేంద్రంగా సైబర్ మోసాలు

- అమాయక ప్రజలను మోసం చేస్తున్న ముఠా
- గుట్టు రట్టు చేసిన సైబర్ సెక్యూరిటీ పోలీసులు



## తక్షణమే కాళేశ్వరం మోటర్లు ఆన్ చేయండి

- రైతులకు సాగునీటి సమస్యను తీర్చండి
- మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు లేఖ

ఒకవైపు ఎల్‌నినో వల్ల తక్కువ వర్షపాతం, మరోవైపు ప్రాజెక్టుల్లో నీళ్లు లేక రైతులు ఆందోళనలో ఉన్నారు. వానాకాలం పంట సాగుకు సాగునీటి కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. అదేవిధంగా లోయర్ మానేరు డ్యామ్ పూర్తి నీటి సామర్థ్యం 24 టీఎంసీలు కాగా, ప్రస్తుతం కేవలం 6.9 టీఎంసీల నీటి లభ్యత మాత్రమే ఉందన్నారు.



## తెలంగాణలో ముగిసిన సర్ ప్రక్రియ

రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు

## తెలంగాణ కోసమే బతికిన పెద్ది



- ప్రజల అభిమానం చూరగొన్న నేత
- నర్సంపేట కాలేజీకి పెద్ది పేరు పెడతాం
- సంతాపసభలో కేటీఆర్ వెల్లడి

## డీఎస్సీ అక్రమాలను నిలదీస్తూ వైఎస్సార్‌సీపీ నిరసన

అమరావతి: డీఎస్సీ అక్రమాలను నిలదీస్తూ వైఎస్సార్‌సీపీ చేపట్టిన నిరసన కార్యక్రమాలు కూటమి ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడిని పెంచాయి. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ర్యాలీలను అడ్డుకోవడం, నేతలను అదుపులోకి తీసుకోవడం.. పలు చోట్ల లాఠీఛార్జీలు చేయడంపై వైఎస్సార్‌సీపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. నిరసనలను అడ్డుకోవడం చంద్రబాబు ప్రభుత్వ పిరికితనానికి నిదర్శనమని వైఎస్సార్‌సీపీ నేతలు మండిపడుతున్నారు. డీఎస్సీ నియమకాల్లో జరిగిన అవినీతికి నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయడం, ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు కోరుతూ అభ్యర్థులు, డీఎస్సీ సంఘాలతో వైఎస్సార్‌సీపీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పలుచోట్ల పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ర్యాలీలు, నిరసనలకు అనుమతి లేదంటూ అడ్డుకునే ప్రయత్నం చేశారు. పులివెందులలో పోలీసులు దౌర్జన్యకాండకు పాల్పడ్డారు. పులివెందులలో ఆర్డీవోకు వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన వైఎస్సార్‌సీపీ శ్రేణులపై లాఠీ ఛార్జ్ చేశారు. దీంతో పలువురికి గాయాలు కాగా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఆ సమయంలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు వినిపించాయి. అంతకు ముందు.. ఎంపీ అవినాశ్‌రెడ్డికి ర్యాలీ నిర్వహించడానికి వీల్లేదంటూ పోలీసులు నోటీసులు అందించారు.

చీపురుపల్లిలో నిర్వహించాల్సిన నిరసన కార్యక్రమానికి వెళ్తున్న సీనియర్ నేత, మండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణను పోలీసులు అడ్డుకున్నారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ఉన్నప్పటికీ పోలీసులు అడ్డుకోవడం సరికాదని బొత్స మండిపడ్డారు. రోడ్డుపైనే ఆయన ఆందోళన చేపట్టారు.

మాజీ మంత్రి కొడాలి నానిని గుడివాడ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. డీఎస్సీ అంశంపై నిరసనల్లో పాల్గొనకుండా ముందస్తుగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ పరిణామంపై వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, ఆయన అభిమానులు మండిపడుతున్నారు. అటు రాజమండ్రిలోనూ మాజీ ఎంపీ భరత్ ఆధ్వర్యంలో నిరసనలు జరుగుతుండగా.. పోలీసులు ర్యాలీని అడ్డుకున్నారు. దీంతో పోలీసుల తీరుపై ఆయన మండిపడ్డారు. విశాఖపట్నంలోని మారియట్ సెంటర్ వద్ద నిరసనకు ప్రయత్నించిన వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. కేకే రాజు సహా పలువురిని అదుపులోకి తీసుకున్నారని తెలిపారు.

విజయవాడలో దేవినేని అవినాష్ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అనుమతి లేదంటూ పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు బారికేడ్లు దాటేందుకు ప్రయత్నించడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. అవనిగడ్డలోనూ వైఎస్సార్‌సీపీ నేతల నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల సమస్యలపై గొంతెత్తే హక్కును ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించింది. తిరుపతిలో భూమన కరుణాకర్‌రెడ్డి నేతృత్వంలో.. గన్నవరంలో వల్లభనేని వంశీ ఆధ్వర్యంలో ర్యాలీలు జరుగుతున్నాయి. నెల్లూరు, కర్నూల్, అనంతపురం, అవనిగడ్డ.. ఇలా పలు చోట్ల వైఎస్సార్‌సీపీ ర్యాలీలు నిర్వహించకుండా పోలీసులు అడ్డుపడుతున్నారు. నిరసన తెలియజేస్తున్న వాళ్లపైకి లాఠీ ప్రయోగిస్తున్నారు. డీఎస్సీ అంశంపై శాంతియుతంగా ర్యాలీలు నిర్వహిస్తే ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని వైఎస్సార్‌సీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, దాన్ని అడ్డుకోవడం సరికాదని అన్నారు.

## గ్లోబల్ పర్యాటక పటంలో ఆంధ్రప్రదేశ్

న్యూఢిల్లీ: దేశంలోనే అత్యంత వైవిధ్యమైన పర్యాటక ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటిగా నిలుస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు, రాష్ట్రాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్(ఐఏటీవో), ట్రావెల్ ట్రేడ్ భాగస్వాములు, హోటల్ రంగానికి చెందిన ప్రముఖులతో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ సోమవారం న్యూఢిల్లీలోని తాజ్ అంబాసిడర్ హోటల్ లో ఒక ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ..రాష్ట్రంలో అపారమైన పర్యాటక అవకాశాలు ఉన్నాయని, అధ్యాత్మిక, సాంస్కృతిక, చారిత్రక, తీరప్రాంత, ప్రకృతి, వెల్నెస్, క్రూయిజ్ టూరిజం విరాజిల్లుతోందన్నారు. కేంద్ర సహకారంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్ర పర్యాటకాభివృద్ధిని వివరిస్తూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెట్టుబడిదారుల అనుకూల పర్యాటక విధానాలు, మెరుగైన రవాణా వసతులను ఉపయోగించుకొని రాష్ట్రానికి వచ్చే పర్యాటకుల సంఖ్య, వారి బస సమయం మరియు ఖర్చును పెంచేలా వినూత్న టూర్ ప్లాన్లు, డెస్టినేషన్ ఆధారిత, అనుభవపూర్వక, సర్క్యూట్ ఆధారిత పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని దేశ విదేశీ టూర్ ఆపరేటర్లను మంత్రి దుర్గేష్ ఆహ్వానించారు. ట్రావెల్ రంగానికి చెందిన భాగస్వాములతో బలమైన సంబంధాలు అవసరమని పేర్కొన్నారు. డెస్టినేషన్ ఫెమిలియరైజేషన్ విజిట్లు, ప్రచార మద్దతు, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ మరియు ఇతర భాగస్వాముల సదుపాయాల కల్పన ద్వారా టూర్ ఆపరేటర్లకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ భేటీలో ప్రత్యేకించి 2027 జూన్ 26 నుండి జూలై 7 వరకు జరిగే గోదావరి పుష్కరాలు గురించి సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి 12 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ ఉత్సవాన్ని కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమంగానే కాకుండా గోదావరి తీరప్రాంత సంస్కృతి, సంప్రదాయాలు, హస్తకళలు, ఆహార సంస్కృతిని ప్రతిబింబించేలా నిర్వహించనున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో ఉన్న వందలాది ఘాట్లలో నిర్వహించే ఈ పుష్కరాలు పర్యాటక మరియు హోటల్ రంగ వ్యాపారాలకు సరికొత్త అవకాశాలను తెచ్చిపెడతాయని పేర్కొన్నారు.గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని ఆధ్యాత్మిక సర్క్యూట్లు, పంచారామ క్షేత్రాల దర్శనం, రివర్ క్రూయిజ్ అనుభవాలు, విలేజ్ అండ్ నేచర్ టూరిజం,జిఐ ఉత్పత్తుల పర్యటనలు, గ్రామీణ, ప్రకృతి ఆధారిత పర్యాటకం వంటి ప్రత్యేక ప్యాకేజీలను రూపొందించాలని టూర్ ఆపరేటర్లను మంత్రి దుర్గేష్ కోరారు. పుష్కరాల కోసం ఘాట్ల అభివృద్ధి, వసతి సౌకర్యాల పెంపు, రివర్ ఫ్రంట్ అందాలను తీర్చిదిద్దడం, డిజిటల్ సేవలు, మౌలిక వసతుల కల్పన, సమగ్ర ప్రచార కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయని వివరించారు.ట్రావెల్ ట్రేడ్‌తో సుదీర్ఘకాల భాగస్వామ్యాన్ని నిర్మించుకోవడానికి ఏపీ పర్యాటక శాఖ కట్టుబడి ఉందని మంత్రి దుర్గేష్ పునరుద్ఘాటించారు. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులకు ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా పరిచయం చేసేందుకు ఐఏటీఓ సభ్యులు కలసిరావాలని కోరారు. టూర్ ఆపరేటర్లు, ఇతర భాగస్వాముల మద్దతుతో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, గోదావరి పుష్కరాలు 2027ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఒక చారిత్రక పర్యాటక, సాంస్కృతిక ఉత్సవంగా తీర్చిదిద్దగలమని మంత్రి దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు. ట్రావెల్ రంగానికి చేరువయ్యే కార్యక్రమంలో భాగంగా ఏపీ పర్యాటక శాఖ, ఐఏటీవో సంయుక్తంగా 2026 సెప్టెంబరు 10 నుండి 13 వరకు విశాఖపట్నంలో నిర్వహిస్తోన్న ఐఏటీఓ (ఎయిూ) వార్షిక సదస్సుకు రావాలని మంత్రి దుర్గేష్ టూర్ ఆపరేటర్లకు ఆహ్వానం పలికారు.

# డబుల్ ఇంజన్ స్పీడుతో ముందుకెళ్తున్నాం



ఏలూరు: డబుల్ ఇంజన్ స్పీడుతో ముందుకెళ్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సోమవారం ఏలూరు జిల్లాలోని కలిదిండిలో 'మీ భూమి- మీ హక్కు' కార్యక్రమంలో పట్టాదార్ పాస్ పుస్తకాలను సీఎం పంపిణీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే, ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఎన్డీఏదే విజయమనిపిస్తోందని తెలిపారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్రం డబుల్ ఇంజన్ స్పీడుతో ముందుకు పోతున్నామని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం పనులు పూర్తి చేసి ఆనందం పడుతుంటే.. గొడ&ఢలి పార్టీ ఏం చేస్తుందో చూస్తున్నామని అన్నారు. జగన్ బాబాయ్ వివేకానందరెడ్డిని చంపి, ఆ నేరం తనపై నెట్టి నారాసుర రక్త చరిత్ర అని పేపర్‌లో వేశారని ఆగ్రహించారు. రౌడీలను, గంజాయి బ్యాచ్‌లను అణిచివేస్తామని హెచ్చరించారు. ఒకప్పుడు కరెంటు లేని పరిస్థితి నుంచి ఈ రోజు సోలార్ పవర్ తయారు చేసుకునే పరిస్థితికి వచ్చామని తెలిపారు. ఏపీని స్వర్ణాంధ్రగా మార్చే క్రమంలో అడ్డు వచ్చేవారికి సహాయ నిరాకరణ చేయాలని అన్నారు. ఈ ఏడాది 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఆ రోజు రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చడానికి ఒక సంకల్పం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొల్లేరు విషయంలో అన్ని విషయాలు జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని తెలిపారు. శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. స్వాతంత్ర్యం రాకముందు రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న వారికి పట్టాలు ఇచ్చారని ప్రస్తావించారు. అప్పటి సమస్యలు ఇప్పుడు పరిష్కరించామని సీఎం వెల్లడించారు. ఇంతకన్నా రాజకీయ జీవితంలో కావాల్సినదేముందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన పట్టాదార్ పాస్ పుస్తకాల్లో ఎవరి ఫొటో వేసుకోడానికి వీల్లేదని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో వారు భూములు అడిగితే, ప్రజలు ఇవ్వకపోతే, ఆ భూములను 22ఏ లో పెట్టి ఇబ్బందులు పెట్టారని ధ్వజమెత్తారు. ఆయా సమస్యలు పరిష్కరిస్తే, ప్రజలు జేజేలు కొడతారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే 151 సీట్ల పార్టీ ఏమైందో ప్రజలు చూశారని సీఎం చంద్రబాబు అన్నారు. తాను కూడా బటన్ నొక్కవచ్చని, పరదాల చాటున రావచ్చని, విమానంలో తిరిగి వెళ్లిపోవచ్చని కానీ జగన్ లాగా తాను చేయనని తెలిపారు. ఇలా చేస్తే ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయా అని ప్రశ్నించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 7700 గ్రామాల్లో 32 లక్షల 32 వేల పాస్ పుస్తకాలు ఇచ్చామని ప్రస్తావించారు. బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ఉపయోగించి పాస్ పుస్తకాలు చేయించామని తెలిపారు. దానిలోని వివరాలు ఎవరు మార్చలేరని అన్నారు. 9365 గ్రామాల్లో 68 లక్షల 64వేల పాస్ పుస్తకాలు ఇవ్వాలని తెలిపారు. రాబోయే ఏడు నెలల్లో వాటిని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామని పేర్కొన్నారు. రౌడీలను, గంజాయి బ్యాచ్‌లను అణిచివేస్తామని సీఎం వార్నింగ్ ఇచ్చారు. పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ గౌరవప్రదమైన కార్యక్రమమని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రతి ఒక్కరి ఆత్మగౌరవానికి సంబంధించిన కార్యక్రమమని చెప్పారు. కోటి మందికి పట్టాలు ఇచ్చేటప్పుడు అవినీతి జరుగుతుందని.. అది జరగకుండా ఉండాలనే గ్రామసభల్లో ఇచ్చామని ప్రస్తావించారు. ప్రజలు కూడా కుటుంబ వివాదాలు తగ్గించుకుని, లిటిగేషన్లు లేకుండా చూడాలని సూచించారు. తాను నాలుగోసారి సీఎంగా చేస్తున్నానని.. సీఎం పదవి తనకు కొత్తమే కాదని చెప్పారు.

అప్పటికన్నా స్పీడు పెంచానని తెలిపారు. టెక్నాలజీ కూడా పెంచామని వెల్లడించారు. ఈ జిల్లాలో ఎక్కడ చూసినా చేపల చెరువులు ఉంటాయని ప్రస్తావించారు.. తాగునీరు మాత్రం ఉండదని చెప్పారు. కైకలూరులో తాగునీటి ఎద్దడి నివారణకు రూ.36 కోట్లను మంజూరు చేశామని తెలిపారు. సూపర్ సిక్స్ అమలు చేశామని స్పష్టం చేశారు. గుంతలు లేని రోడ్లపై సజావుగా ప్రయాణం చేసేలా చేస్తామని వెల్లడించారు.ఇప్పటికే గడ్డు పరిస్థితులు అధిగమిస్తూ, ముందుకు పోతున్నామని చెప్పారు. ప్రపంచం అంతా ఆహారపు అలవాట్లు మారుతున్నాయని సీఎం చంద్రబాబు వివరించారు.. భవిష్యత్తు అంతా ఆక్వారంగానిదే అని ఆనాడే చెప్పామని ప్రస్తావించారు. ఆక్వారంగాన్ని ఆదుకోవడానికి రూపాయిన్నరకే కరెంటు ఇచ్చామని తెలిపారు. వైసీపీ హయాంలో జోన్, నాన్ ఆక్వా జోన్ అని చెప్పి ఆక్వారంగాన్ని ఇబ్బంది పెట్టారని ధ్వజమెత్తారు. ఏపీలో ఒక దౌర్భాగ్య పార్టీ ఉందని.. అదే గొడ్డలి పార్టీ అని విమర్శించారు. తన 48 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో సమస్యలు చూశామని ప్రస్తావించారు. అప్పట్లో నక్సలైట్ల సమస్య ఉండేదని చెప్పారు. తాను వేంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్తుంటే, 23 క్లామోర్‌మైన్స్ పెట్టి చంపాలని చూశారని అన్నారు. తాను భయపడలేదని.. తాను ప్రజలకు చేసిన మంచి తనను కాపాడుతుందని భావించానని అన్నారు. రాయలసీమ రాజకీయ ముఠా కక్ష్యలు .. లేకుండా చేయాలని గట్టిగా తాము నిర్ణయించుకున్నామని.. వాటిని లేకుండా చేశామని తెలిపారు. హైదరాబాద్‌లో గతంలో మత కక్ష్యలను రెచ్చగొట్టి, ఆరునెలలు కర్ఫ్యూ ఉండే పరిస్థితి ఉండేదని సీఎం చంద్రబాబు చెప్పారు. 2019 నుంచి 2024 వరకు గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్‌లు ఉండేవని, రౌడీయిజం చెలాయించేవారని అన్నారు. రౌడీయిజాన్ని పూర్తిగా అరికట్టామని స్పష్టం చేశారు. కొంతమంది పొగాకు రైతులు మంచి రేటు వస్తుందని ఎక్కువగా పంట వేశారని తెలిపారు. దానివల్ల రేటు తగ్గిందని.. తాము కేంద్రప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. దేవరపల్లిలో రైతులను పరామర్శించడానికి జగన్ వచ్చారని.. రైతుల పంటను తొక్కేశారని ఆగ్రహించారు. చొక్కాలు విప్పి విన్యాసాలు చేశారని.. బైకులతో జనాలను ఢీకొట్టారని మండిపడ్డారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు ఇవ్వకుండా 356 పిటిషన్లు వేశారని దుయ్యబట్టారు. కష్టపడి చదివిన వారికి ఉద్యోగాలు ఇస్తే.. సంవత్సరం తర్వాత వైసీపీ వారు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేస్తున్నారని ఆగ్రహించారు. వైసీపీకి వ్యతిరేకంగా కర్నూలులో ఆందోళన చేశారని.. అయినా వారికి సిగ్గుండాలని విమర్శించారు. ఈ రోజు మళ్లీ ఆందోళన చేస్తున్నారని మండిపడ్డారు. భోగాపురం విమానాశ్రయాన్ని తమ ప్రభుత్వం పూర్తి చేస్తే.. తామే చేశామని వైసీపీ నేతలు ఇప్పుడు చెప్పడం విడ్డూరంగా ఉందని సీఎం ఎద్దేవా చేశారు. పోలవరం, అమరావతి పూర్తి అయితే అది తామే చేశామంటారని విమర్శించారు.

# తెలంగాణ కోసమే బతికిన పెద్ది



నర్సంపేట:ఎంతకాలం బతికినం అనేది కాదు.. ఎట్లా బతికినం అనేది ముఖ్యం అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి జీవితమే అందుకు ఉదాహరణ అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభకు హరీశ్ రావుతో కలిసి హాజరయ్యారు. పెద్ది చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమయాత్రకు వేలాది మంది తరలివచ్చారు. లక్షకు పైగా మంది 12 గంటల పాటు వర్షం పడుతున్నా ఎక్కడికి వెళ్లకుండా అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆయన ఎలాంటి వ్యక్తో తెలుపడానికి ఇదే నిదర్శమన్నారు. పెద్ది కోరుకున్నట్లు వచ్చే రెండేండ్లలో అధికారంలోకి వస్తామన్నారు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత నర్సంపేటలోని మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు పెడతామన్నారు. భవిష్యత్ తరాలు గుర్తు చేసుకునే విధంగా ఘన నివాళులు అర్పిద్దామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ ఉద్యమాన్ని ఒంటిచేత్తో నడిపిన నాయకుడు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అని బీఆర్‌ఎస్ కేటీఆర్ అన్నారు. ప్రజల్లో సుదర్శన్‌రెడ్డి పట్ల ఉన్న గౌరవం.. ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నవారి సంఖ్యను చూస్తే తెలుస్తోందని చెప్పారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో నిర్వహించిన పెద్ది సుదర్శన్ సంస్మరణ సభలో కేటీఆర్ మాట్లాడారు.

తెలంగాణ ఉద్యమ సమయంలో టీఆర్‌ఎస్ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా పెద్ది సుదర్శన్‌రెడ్డి భారీ ఎత్తున నిర్వహించేవారు. ఆయన్ను బతికించుకునేందుకు ఎంత ప్రయత్నం చేయాలో అంతా చేశాం. ఎవరైనా ఎంతకాలం బతికామన్నది ముఖ్యం కాదు.. ఎలా బతికామన్నదే ముఖ్యం. ఎమ్మెల్యేగా ఒక్కసారి గెలిచినా.. జనం గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయేలా ఆయన పనిచేశారు. నర్సంపేటలో నిర్మించే మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్‌రెడ్డి పేరు పెడతాం. ఆయన కుటుంబాన్ని కాపాడుకునే బాధ్యతను బీఆర్‌ఎస్ పార్టీ తీసుకుంటుందని కేటీఆర్ అన్నారు.తెలంగాణ ఉద్యమంలో పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంగా సాగిన పోరాటం, తెలంగాణ అనంతరం నర్సంపేట ఎమ్మెల్యే గా పెద్ది చేసిన శాశ్వత పనులపై చేసిన డాక్యుమెంట్ ప్రదర్శన పలువురిని కంటతడి పెట్టించింది. డాక్యుమెంటరీ చూసి పెద్ది భార్య స్వప్న కన్నీరుమున్నీరైంది. కార్యక్రమంలో శాసన మండలి విపక్షనేత సిరికొండ, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మాజీ మంత్రి ఎర్రబెల్లి, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి, అరూరి రమేష్, గండ్ర సహా పలువురు నేతలు హాజరయ్యారు.



## బంగారం దిగుమతులపై సుంకాల పెంపు నిర్ణయం

**మూడు నెలల్లోనే రూ.10,463 కోట్ల కస్టమ్స్ ఆదాయం**

న్యూఢిల్లీ: బంగారం దిగుమతులపై సుంకాన్ని పెంచుతూ తీసుకున్న నిర్ణయం కేంద్ర ప్రభుత్వానికి భారీగా ఆదాయం తెచ్చిపెట్టింది. మే 13 నుంచి ఆగస్టు 2 వరకు కేవలం మూడు నెలల్లోనే రూ.10,463 కోట్ల కస్టమ్స్ ఆదాయం సమకూరినట్లు పార్లమెంటుకు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. బంగారం, వెండి, ప్లాటినం దిగుమతులపై కేంద్రం మే 13న సుంకాన్ని పెంచింది. మే 13 నుంచి ఆగస్టు 2 వరకు ఈ విలువైన లోహాల దిగుమతులపై వసూలైన కస్టమ్స్ సుంకం ద్వారా రూ.10 వేల కోట్లకు పైగా ఆదాయం వచ్చింది. ఇందులో ప్రధాన వాటా బంగారం దిగుమతులదే. ప్రపంచ మార్కెట్లలో బంగారం ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో, దిగుమతుల విలువ కూడా గణనీయంగా పెరుగుతోంది. ఇదే సమయంలో అక్రమంగా తరలిస్తున్న బంగారంపై కూడా అధికారులు చర్యలు చేపట్టారు. ఈ కాలంలో 161 కిలోల స్మగ్లింగ్ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు కేంద్రం తెలిపింది. నిజానికి గత మూడు నెలల కాలంలో బంగారం దిగుమతుల పరిమాణం పెరగలేదు (ఉనీటె టబీబా రతీ). ఇటీవల అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా పెరగడం, దిగుమతులపై సుంకాల పెంపు కారణంగానే ఈ స్థాయిలో ఆదాయం సమకూరింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత బంగారం దిగుమతుల విలువ దాదాపు 71.97 బిలియన్ డాలర్లకు చేరినట్టు గణాంకాలు వెల్లడించాయి.

## ఢిల్లీ కేంద్రంగా సైబర్ మోసాలు

న్యూఢిల్లీ: తెలుగు మాట్లాడే మహిళలను టెలీకాలర్లుగా నియమించుకుని, తెలంగాణ లోని అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని భారీగా సైబర్ మోసాలకు పాల్పడుతున్న ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ముఠా గుట్టును తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో రట్టు చేసింది. ఢిల్లీలోని శివ మార్కెట్‌లో నిర్వహిస్తున్న మూడు మోసపూరిత కాల్ సెంటర్లపై సమన్వయంతో దాడులు నిర్వహించిన అధికారులు, 21 మంది మహిళా టెలీకాలర్లు , ఒక పురుష బ్యాంకు ఖాతాదారుడిని అదుపులోకి తీసుకున్నారు. లలిత్ సింగ్, కుల్దీప్ సింగ్, అనిల్ అనే ముగ్గురు ప్రధాన నిర్వాహకుల నేతృత్వంలో వేర్వేరు బృందాలుగా ఈ కాల్ సెంటర్లు గత ఏడాదిన్నర కాలంగా పనిచేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. అయితే ఈ ప్రధాన నిర్వాహకులు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. మోసగాళ్లు ప్రత్యేకంగా 25 నుంచి 40 ఏళ్ల మధ్య వయసున్న, తెలుగు మాట్లాడే మహిళలను టెలీకాలర్లుగా నియమించుకున్నారు. జగిత్యాల జిల్లా కోరుట్ల, హైదరాబాద్‌లోని సైదాబాద్, బోరబండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన మహిళలు ఈ కాల్ సెంటర్లలో పనిచేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. తమ సొంత భాషలో అనర్గళంగా మాట్లాడటంతో బాధితులు సులభంగా వీరిని నమ్మేవారు. తాము బజాజ్ ÷నాన్స్ ప్రతినిధులమని చెప్పి, ఆకర్షణీయమైన రుణ ఆఫర్లు ఉన్నాయంటూ వల వేసేవారు. రుణం మంజూరు కావాలంటే ప్రాసెసింగ్ ఫీజు, వెరిఫికేషన్, దాక్యుమెంటేషన్ ఛార్జీలు, బీమా ప్రీమియంల పేరుతో విడతలవారీగా డబ్బులు వసూలు చేసి, ఆ తర్వాత సంభాషణలు నిలిపివేసేవారు.

తాము మోసపోయామని గ్రహించిన బాధితులు డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరితే నిందితులు దారుణ బెదిరింపులకు దిగేవారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వ్యక్తిగత సమాచారాన్ని, గుర్తింపు పత్రాలను దుర్వినియోగం చేసి పరువు తీస్తామని హెచ్చరిస్తూ భయభ్రాంతులకు గురిచేసేవారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా అధికారులు 23 మొబైల్ ఫోన్లు, రెండు బ్యాంకు పాస్‌బుక్కులను స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ వ్యాప్తంగా నమోదైన 22 సైబర్ నేర కేసులతో ఈ ముఠాకు సంబంధాలు ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయింది. పరారీలో ఉన్న ప్రధాన సూత్రధారుల కోసం పోలీసులు గాలింపు చర్యలు వేగవంతం చేశారు.

## తెలంగాణలో ముగిసిన సర్ ప్రక్రియ

**రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు**

హైదరాబాద్: తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎన్యూమరేషన్ ..సర్ పక్రియ ముగిసింది. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు తేల్చారు. తెలంగాణలో 73,95,954 మంది ఓటర్లను తొలగించినట్లు సమాచారం. ఇప్పటివరకు 2,64,30,494 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పక్రియ పూర్తయ్యింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 78.14 శాతం డిజిటలైజేషన్ నమోదైంది.

అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 94.30 శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యింది. ఆ తర్వాతి స్థానాల్లో మెదక్ 90.54 శాతం, సూర్యాపేట 90.43 శాతంతో ఉన్నాయి. ఇక, హైదరాబాద్ 27,74,687 ఎన్యూమరేషన్ ఫారాలతో 58.58 శాతం డిజిటలైజేషన్ పూర్తై చివరి స్థానంలో నిలిచింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 63.82 శాతం, రంగారెడ్డి జిల్లాలో 64.91 శాతం, కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో 89.45 శాతం, జగిత్యాల జిల్లాలో 89.60 శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యింది. రెండు సార్లు గడువు పొడిగించినప్పటికీ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో డిజిటలైజేషన్ శాతం పెరగలేదు. కాగా, తెలంగాణలో సర్ పక్రియ పూర్తయినట్లు ఈనెల 12న సీఈవో ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. అలాగే, ఈ నెల 17న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల కానున్నట్లు సమాచారం. ఆ తర్వాత నెల రోజుల పాటు అభ్యంతరాల స్వీకరణ కొనసాగనుంది. అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా విడుదల కానుంది.

## పొగాకు రైతులకు ప్రభుత్వం అండ

గుంటూరు: పొగాకు రైతులకు ఒక్కొక్కరికి రూ.50 వేలను వడ్డీ లేకుండా రుణం రూపంలో అందజేస్తామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. రెండేళ్ల పాటు వడ్డీ లేకుండా రూ.50వేలు ఇస్తామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం తరఫున క్వింటాలుకు రూ.1000లను అందజేస్తామని తెలిపారు. పొగాకు కొన్న 9 రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. వచ్చే ఏడాది పొగాకు సాగు 80 మిలియన్ కిలోలకు కట్టడి చేయాలని నిర్ణయించామని అన్నారు. దీన్ని కూడా రాజకీయం చేయాలని కొందరు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రిగా పని చేసిన గొడ్డలి పార్టీ అధినేత లేనిపోని విమర్శలు చేస్తున్నారని ఆగ్రహించారు.


గుంటూరు జిల్లాలోని టోబాకో బోర్డు కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పొగాకు రైతుల సమస్యలు, ధరలు, కొనుగోళ్ల తీరుపై చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయులు, ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు, టోబాకో బోర్డు అధికారులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి హయాంలో పొగాకు ధరలు తగ్గినా, చేసిందేమీ లేదని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. జగన్ హయాంలో కేవలం 11 మిలియన్ కిలోలు మాత్రమే మార్క్‌ఫెడ్ ద్వారా కొన్నారని ప్రస్తావించారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే పొగాకు రైతులకు మేలు జరిగిందని తెలిపారు. రైతులు ఈ విషయం గుర్తించాలని.. వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. పొగాకు నాణ్యత నిర్ధారణ కోసం ఐదుగురు సభ్యుల కమిటీ వేశామని వెల్లడించారు. గ్రేడ్ తక్కువని చెప్పి వ్యాపారులు ఇష్టారాజ్యంగా చేసేందుకు వీల్లేదని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

భారత్ ప్రతినిధి
తెలుగు దిన పత్రిక

గుంటూరు వార్తలు
మంగళవారం, 11 ఆగష్టు 2026



# కలెక్టరేట్ పిజిఆర్ఎస్ కు ఫిర్యాదుల వెల్లువ




**గుంటూరు, భారత్ ప్రతినిధి బ్యూరో :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కు ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో బాధితులు నేరుగా అధికారులకు అర్జీలు అందజేశారు. భూ సమస్యలు, పింఛన్లు మరియు వివిధ సంక్షేమ పథకాల కోసం కలెక్టరేట్, రెవెన్యూ మరియు ఆన్‌లైన్ వేదికల ద్వారా వినతులు వెల్లువెత్తుతున్నాయి.

## జీజీహెచ్ ఉద్యోగులను వడ్డీ వ్యాపారి వేధిస్తున్నాడా ?



### అప్పు తీర్చినా ఖాళీ చెక్కులు, ప్రామిసరీ నోట్లు ఇవ్వలేదని ఆరోపణలు
### బినామీ పేర్లతో పత్రాల దుర్వినియోగం చేస్తున్నారంటూ కలెక్టరేట్‌లో ఫిర్యాదు

అప్పు తీర్చిన తర్వాత కూడా ఖాళీ చెక్కులు, ప్రామిసరీ నోట్లు తిరిగి ఇవ్వకుండా వేధి స్తున్నారం టూ జీజీహెచ్‌కు చెందిన పలు వురు ప్రభుత్వ ఉద్యోగులు వడ్డీ వ్యాపారి కొండమడుగుల రత్నారెడ్డి పై కలెక్టరేట్ స్పందన లో ఫిర్యాదు చేశారు.

**బాధితుల ఆరోపణల ప్రకారం..**
అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చిన రత్నా రెడ్డి కి అసలు, వడ్డీతో సహా మొత్తం చెల్లి చినప్పటికీ, రుణసమయంలో తీసు కున్న చెక్కులు, ప్రామిసరీ నోట్లు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తు న్నారని పేర్కొ న్నారు. తమ పత్రా లను ఇతరుల పేర్లతో బినామీగా మార్చి, వాటి ఆధారంగా మళ్లీ డబ్బులు డిమాండ్ చేస్తు న్నారని ఆరోపించారు. అప్పుతీర్చిన తర్వాత కూడా పత్రా లు తమ వద్దే ఉంచు కోవడంపై బాధితులు తీవ్ర ఆందో ళన వ్యక్తం చేశారు. చెక్కులు, ప్రామిసరీ నోట్లు దుర్వి నియోగమైతే తమకు ఆర్థికంగా నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదుపై అధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీ యాలని, పత్రాల దుర్వినియోగానికి అవకాశం లేకుండా చర్యలు తీసుకో వాలని బాధితులు కోరారు. ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత వ్యక్తిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకో వాలని విజ్ఞప్తి చేశారు.

## ఆలయ భూమి మాయలో రెవెన్యూ మౌనం !

### 20 సార్లు చెప్పినా పట్టించుకోని అధికారులు?
### పిజిఆర్ఎస్ ఫిర్యాదు పెండింగ్‌లో ఉండగానే ఎకరం భూమి విక్రయం !
### హైకోర్టు వివాదం ఉన్న భూమి రిజిస్ట్రేషన్‌పై అనేక అనుమానాలు



లేమల్లే సీతారామాలయానికి సంబంధించినదిగా చెబుతున్న సుమారు ఎకరం భూమి వ్యవహారం రెవెన్యూ శాఖ పనితీరుపై తీవ్ర అనుమానాలు రేకెత్తిస్తోంది. తాడికొండ మండలం మోతడక రెవెన్యూ పరిధిలోని సర్వే నం. 185-3 భూమిపై కొందరు వ్యక్తులు అక్రమంగా హక్కులు చూపిస్తూ, వివాదాస్పద పత్రాలతో రిజిస్ట్రేషన్లు చేసి విక్రయిస్తున్నారని లేమల్లే గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**గత డిసెంబర్ నుంచే ఫిర్యాదులు !**
భూమి దేవాలయానికి సంబంధించినదని రెవెన్యూ అధికారులకు పలుమార్లు తెలియజేసినా స్పందన లేదని గ్రామస్తులు ఆరోపించారు. మోతడక VROకు ఏకంగా 20 సార్లకు పైగా సమాచారం ఇచ్చినా భూమిని పరిశీలించి చర్యలు తీసుకోలేదని వాపోయారు. రెవెన్యూ అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేసినా 18 రోజులు గడిచినా విచారణ పేరుతో కాలయాపన చేశారని ఆరోపించారు. అధికారులు స్పందించేలోపే భూమి చేతులు మారే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఫిర్యాదు ఉండగానే రిజిస్ట్రేషన్ ఎలా?**
07-08-2026న భూమి విక్రయించినట్లు తమకు సమాచారం వచ్చిందని గ్రామస్తులు పేర్కొన్నారు. అంతే కాకుండా ఈ భూమిపై హైకోర్టులో న్యాయపరమైన వివాదం పెండింగ్‌లో ఉందని తెలిపారు. కోర్టు వివాదం, రెవెన్యూ ఫిర్యాదులు ఉన్నప్పటికీ భూమి విక్రయం జరిగిందన్న ఆరోపణలపై ఇప్పుడు అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భూమివిషయంలో ముందుగానే సమా చారం ఉన్నా అధికారులు ఎందుకు అడ్డుకోలేదు? ఫిర్యాదు పరిష్కారం కాకముందే రిజిస్ట్రేషన్ ఎలా జరిగింది? అన్న ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

**అధికారుల పాత్రపైనా అనుమానాలు**
ఫిర్యాదులపై సకాలంలో చర్యలు తీసుకోలేదన్న ఆరోపణల నేపథ్యంలో తాడికొండ మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాత్రపై ఉన్నతస్థాయి విచారణ జరపాలని కోరారు. సర్వే నం.185-3కు సంబంధించిన అడంగల్, 1-బి, పాత రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, మ్యుటేషన్ తదితరాలను పూర్తిగా పరిశీలించాలని డిమాండ్ చేశారు. తప్పుడు పత్రాలు లేదా అక్రమ రిజిస్ట్రేషన్ జరిగినట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, నిర్లక్ష్యం వహించిన అధికారులపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకోవాల ని కోరారు. దేవాలయ భూమిని కాపాడాల్సిన అధికారు లు ఫిర్యాదులు వచ్చినా మౌనం వహించారన్న ఆరోపణ లు నిజమా? భూమి చేతు లు మారే వరకు యంత్రాంగం ఎందుకు స్పందించ లేదు? ఈ ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ విచారణలోనే సమా ధానం దొరకాల్సి ఉంది.

## సౌమ్య నర్సింగ్ విద్యార్థులను ఇబ్బందులకు గురించేస్తున్న కరెస్పాండెంట్ పై చర్యలు తీసుకోవాలి

### స్పందన కార్యక్రమంలో వినతి



ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ గుంటూరు జిల్లా నాయకులు అఖిల భారత విద్యార్థి సమాఖ్య, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ అఫ్ ఇండియా గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో గుంటూరు నగరంలోని పాతగుంటూరు లొ ఉన్నటువంటి సౌమ్య నర్సింగ్ కళాశాల కరెస్పాండంట్ సమీర్ చంద్ర చేసిన అసభ్యకర చేష్టలచే బాదింపబడిన విద్యార్థులతో ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్ యుఐ నాయకులు సోమవారం గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు నిరసన చేపట్టారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ డీఆర్ఓ కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి బందారపు యశ్వంత్ రఘువీర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో ని సౌమ్య నర్సింగ్ కళాశాల విద్యార్థులు కొన్ని రోజులు నుంచి కరెస్పాండంట్ సమీర్ చంద్ర విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ మానసికంగా విద్యార్థులను, మహిళలు అని చూడకుండా ఇష్టమొచ్చినట్లు తిట్టటం సరైన పద్ధతి కాదు అని ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశామని అన్నారు. కాలేజీలో సదుపాయాలు లేవని, సౌమ్య నర్సింగ్ కళాశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని స్పందన కార్యక్రమం లొ డిఆర్ఓ ఖాజావలి కు తెలియచేయగా డిఎం హెచ్ఓ అధికారులను పిలిచి రెండు రోజులలో ఈ సమస్య పరిష్కరిస్తాం అని హామీ ఇచ్చారు. ఎన్ఎస్ యుఐ గుంటూరు జిల్లా నాయకులు మీరవలి మాట్లాడుతూ వీళ్ళ వేధింపుల వల్ల గన్నవరం కు చెందిన విద్యార్థి కొన్ని రోజుల క్రితం మరణించటం పై ఆగ్రహం వ్యక్తం చేసారు. సౌమ్య కళాశాల యాజమాన్య కరెస్పాండంట్ సమీర్ చంద్ర పై ఎఫ్ఐఆర్ నమోదు అయిందని, కావున చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ డిఆర్ఓ ఖాజావలి కు మెమోరాండం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ప్రత్తిపాడు నియోజకవర్గ కార్యదర్శి అమర్నాద్, నగర నాయకులు మహేష్, వెంకట్ ఎన్ఎస్ యుఐ నాయకులు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డుల పొట్టగొట్టిన ఐటీసీ వెల్‌కమ్ !

### 'పరిగ్రీన్' ఏజెన్సీతో కలిసి ఘోర మోసం..
### 3 నెలలుగా వేతనాలు ఎగ్గొట్టిన వైనం
### నోరు విప్పితే బెదిరింపులు.. గుంటూరు లేబర్ అధికారుల నిమ్మకు నీరెత్తిన వైఖరి !



**గుంటూరు, 10 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** కోట్లు గడిస్తూ, ఐదు నక్షత్రాల హోదాను ప్రదర్శించే ఐటీసీ వెల్‌కమ్ హోటల్ యాజ మాన్యం నిజస్వరూపం బయట పడింది. రాత్రింబవళ్లు కష్టపడి భద్రత కల్పించిన 19 మంది పేద సెక్యూరిటీ గార్డుల కడుపు కొడుతూ దారుణ దోపిడీకి పాల్పడుతోంది. గత 3 నెలలుగా జీతాలు చెల్లించకుండా, అడిగితే దాటవేస్తూ కార్మికులను రోడ్డున పడే సింది. ఈ కార్పొరేట్ దగాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాధితులు సోమవారం గుంటూరు జిల్లా ఎస్పీకి రాతపూర్వక ఫిర్యాదు అందజేశారు.

**కుమ్మక్కై దగా.. అగ్రిమెంట్ పేరిట డ్రామా!**
విద్యానగర్ 4వ లైన్లోని ఐటీసీ వెల్‌కమ్ హోటల్‌లో 'పరిగ్రీన్' ఏజెన్సీ ద్వారా చేరిన కార్మికులను యాజమాన్యం తీవ్రంగా వేధిస్తోంది. లావాదేవీలు చెల్లించలేదని హోటల్ సాకు చూపిస్తే, ఒప్పందం రద్దయిందని ఏజెన్సీ చేతులెత్తేసింది. జీతాలు హోటల్ వారే ఇస్తారని ఏజెన్సీ చెప్పడం, ఆ తర్వాత హోటల్ యాజమాన్యం మాట మార్చి బాధితుల ఫోన్లు కూడా ఎత్తకపోవడం చూస్తుంటే రెండు వర్గాలు ముందస్తు ప్లాన్ ప్రకారమే కార్మికుల సొమ్మును నొక్కేసినట్లు స్పష్టమవుతోంది.

**లేబర్ ఆఫీస్ కుమ్మక్కు ఉందా?**
కార్మిక చట్టాలను పాతరేస్తున్న ఐటీసీ హోటల్ నిర్వాహకులపై గుంటూరు లేబర్ ఆఫీసర్ లో పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు నయా పైసా ఉపయోగం లేని చర్యలతో కాలయాపన చేశారు. లేబర్ అధికారుల అండదండలు, మామూళ్ల దందా వల్లే ఈ హోటల్ యాజమాన్యం ఇంత తెగించి కార్మికుల హక్కులను కాలరాస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్న ఐటీసీ వెల్‌కమ్ హోటల్ యాజమాన్యం, పరిగ్రీన్ ఏజెన్సీల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి, తమ బకాయిలను తక్షణమే ఇప్పించాలని రాకేష్, ప్రసన్న, మనీషా, రుబీనా, కృష్ణ, తిలక్ వేడుకున్నారు.

## వ్యాపారాలకు ప్రోత్సాహం.. యువతకు అవకాశాలు..




**గుంటూరు, 10 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గుంటూరు లోని బండ్లమూడి గార్డెన్స్‌లో మూడు రోజులుగా జరిగిన బీ2 ఎక్స్పో - 2026 చివరి రోజు ఆదివారం కార్యక్రమాలు వినూత్నంగాసాగాయి. వ్యాపార ప్రదర్శనలు, పారిశ్రామిక చర్చలకు మాత్రమే పరిమితం కాకుండా, సమాజ సేవకు తమ జీవితాలను అంకితం చేసిన మహనీయులను స్మరించుకోవడం ద్వారా బీ2 ఎక్స్పో నిర్వాహకులు ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆగస్టు 7,8,9 తేదీల్లో నిర్వహించిన ఈ ఎక్స్పో చివరి రోజు కార్యక్రమం అధ్యక్షుడు కొమ్మమూరు శ్రీధర్ బాబు, కార్యదర్శి భీమవరపు హేమంత్ కుమార్, కన్వీనర్ రవిశంకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ ధృతి బి2 ఎక్స్పో కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, హిందూ ఫార్మసీ కాలేజ్ చైర్మన్ జూపూడి రంగరాజు, గాదె వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, ఈ ఎక్స్‌పో ద్వారా గుంటూరులోని పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, చిన్న మరియు మధ్య తరహా సంస్థలకు తమ ఉత్పత్తులు, సేవలను పరిచయం చేసుకునేందుకు మంచి వేదిక లభించిందన్నారు. స్థానిక వ్యాపారాలను ప్రోత్సహించడం యువతలో వ్యాపార ఆలోచనలను పెంచడం కొత్త అవకాశాలు, ఉపాధిని సృష్టించడం గుంటూరును మరింత ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యాల్లోభాగం. వ్యాపారానికి వేదిక- సేవకు విలువ. మూడు రోజుల బీ2 ఎక్స్పో ముగింపు రోజున నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా వ్యాపారం, పారిశ్రామిక అభివృద్ధితో పాటు సామాజిక బాధ్యతకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని నిర్వాహకులు చాటి చెప్పారు. వ్యాపార విజయాన్ని మాత్రమే కాకుండా సమాజానికి తిరిగి ఇవ్వాలనే ఆలోచన కూడా పారిశ్రామిక వేత్తలు, యువతలో పెరగాలని ఈ కార్యక్రమం ద్వారా నిర్వాహకులు సందేశాన్ని అందించారు. శ్రీధర్ బాబు, హేమంత్ సారథ్యంలో ప్రారంభమైన బీ2 ఎక్స్పో చివరి రోజు కార్యక్రమంలో కన్వీనర్ రవిశంకర్, ఏవి రమణ మూర్తి, వీరకుమార్, బద్రి, కోటేశ్వరరావు, బ్లూ క్రాస్ కుమార్, డా రమణ, అన్నంరాజు వంశీ డా కాకాని పృథ్వీరాజు, డాక్టర్ విజయ భాస్కర్, సుందర్ రామశర్మ, బైరిశెట్టి మల్లికార్జునరావు, డా దీవి జయరాం, ఎల్చురి వెంకటేశ్వర్లు, ఆడిటర్ బ్రహ్మం పాల్గొన్నారు.

## ఈ నెల 13 నుండి 15 వరకు హర్ ఘర్ తిరంగా

**గుంటూరు, 10 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13వ నుండి 15వ తేదీ వరకు గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి వార్డ్ సచివాలయం, ప్రభుత్వ కార్యాలయం, ప్రతి ఇంటిపైన త్రివర్ణ పతాకం ఎగరవేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపులో భాగంగా, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించేలా, వారిని దేశ అభివృద్ధిలో భాగస్వాములను చేసేందుకు - దేశ నిర్మాణంలో భాగస్వాములు - పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు చెప్పున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటిపైన త్రివర్ణ పతాకం ఎగుర వేయడం, దేశ అభివృద్ధికి సూచనలతో సెల్ఫీలు తీసి పంపించడం చేయవచ్చున్నారు. అలాగే 14వ తేదీన మొక్కలు నాటడం, 14, 15 తేదీల్లో అన్ని ప్రధాన కూడళ్లు, జిఎంసి ప్రధాన కార్యాలయం, మణిపురం, కంకరగుంట ఫ్లైఓవర్స్ ని త్రివర్ణ కాంతులతో అలంకరిస్తామని తెలిపారు. కనుక నగర ప్రజలు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విరివిగా పాల్గొని దేశభక్తిని చాటాలని కోరారు.

## పేకాట (జూదం) స్థావరాలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల మెరుపు దాడి

### పేకాటరాయళ్ల గుట్టు రట్టు.. భారీగా నగదు స్వాధీనం
### 29మంది జూదం రాయుళ్ళు అరెస్టు..
### వాహనాలు, ఫోన్ స్వాధీనం



**గుంటూరు, 10 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** పేకాట, జూదం, మాదక ద్రవ్యాల అమ్మకం, వాడకం, వంటి అసాంఘిక కార్య కలాపాలపై ఎస్పీ వకుల్ జిందాల్ ఉక్కు పాదం పెట్టాలని పోలీసులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో గుంటూరు లో పేకాట శిబిరంపై టాస్క్‌ఫోర్స్ మెరుపు దాడి నిర్వహించింది. నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్-1లో ఉన్న వైఫై గెస్ట్ హౌస్, 3వ అంతస్తు, రూమ్ నెం.304లో పేకాట నిర్వహిస్తున్నారన్న నిఘాడ సమాచారంతో గుంటూరు జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసుల మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో పేకాట నిర్వహిస్తున్న 29 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి 27 సెల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం, రూ.23,77,120/- లు నగదు స్వాధీనం చేసుకున్నారు. పేకాట నిర్వహిస్తున్న ఈశ్వరరావు (గుడివాడ), ఫణి (గుంటూరు) తో పాటు మొత్తం 29 మందిని విచారణ నిమిత్తం నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## గుంటూరులో వ్యభిచార గృహంపై దాడి



**గుంటూరు, 10 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** నల్లపాడు ఇన్నర్ రింగ్ రోడ్లోని ఓ హోటల్ గెస్ట్ రూమ్మై టాస్క్ ఫోర్స్ సోమవారం దాడి చేసింది. వ్యభిచార కార్యకలాపాలకు పాల్పడుతున్న ఇద్దరు మహిళలు, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుంది. 7సెల్ఫోన్లు, కండోమ్స్, రూ. 17,750/-లు నగదు స్వాధీనం చేసుకున్నారు. ఒంగోలుకు చెందిన ఇంజేటి ఏడుకొండలు ఆర్గనైజర్ గుర్తించారు. వాట్సాప్ ద్వారా మహిళల ఫొటోలు పంపి, ఫోన్పే ద్వారా నగదు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.

# లంచం కేసులో సీజీఎస్టీ సూపరింటెండెంట్ అరెస్ట్

## విజయవాడలో రూ.50 వేల లంచం తీసుకుంటూ సీబీఐకి రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కిన అధికారి




**విజయవాడ, 10 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** లంచం డిమాండ్ చేసిన కేసులో ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ ఇబ్రహీంపట్నం సీజీఎస్టీ (CGST) సూపరింటెండెంట్ బనోతు మంగమ్మను కేంద్ర దర్యాప్తు సంస్థ (CBI) అరెస్ట్ చేసింది. లంచం తీసుకుంటూ ఆమెను సీబీఐ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

**సీబీఐ వెల్లడించిన వివరాల ప్రకారం..** ఓ ప్రైవేట్ కంపెనీ నిర్వహిస్తున్న ఫిర్యాదుదారుడి నుంచి పన్ను బకాయిలకు సంబంధించి డిమాండ్ నోటీసు జారీ చేయకుండా, ఆ వ్యవహారాన్ని ముగించేందుకు రూ.1.50 లక్షలు లంచంగా ఇవ్వాలని సీజీఎస్టీ సూపరింటెండెంట్ డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఫిర్యాదుపై సీబీఐ అధికారులు ఆగస్టు 10న కేసు నమోదు చేశారు. అనంతరం పక్కా ప్రణాళికతో అదే రోజు ట్రాప్ ఏర్పాటు చేశారు. డిమాండ్ చేసిన లంచంలో భాగంగా రూ.50 వేల నగదును స్వీకరిస్తుండగా బనోతు మంగమ్మను సీబీఐ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ట్రాప్ సందర్భంగా రూ.50 వేల లంచం నగదును స్వాధీనం చేసుకున్నారు.


**విజయవాడలో సోదాలు..** అరెస్టు చేసిన సీజీఎస్టీ సూపరింటెండెంట్‌కు సంబంధించిన విజయవాడలోని నివాసం, ఇతర ప్రాంగణాల్లో సీబీఐ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. కేసుకు సంబంధించిన మరిన్ని ఆధారాలను సేకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. అరెస్టు చేసిన నిందితురాలు బనోతు మంగమ్మను ఆగస్టు 11న విజయవాడలోని సంబంధిత న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు సీబీఐ వెల్లడించింది.

# ఉచిత మొబైల్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నరేంద్ర



**గుంటూరు, 10 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** సోమవారం నాగార్జున విద్యాలయంలో కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ విభాగం ద్వారా రూస 2.0 నిధుల ద్వారా ఉచిత మొబైల్ రిపేరింగ్ పై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని డైరెక్టర్ ఆచార్య బి బాబిత తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు దూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర మాట్లాడుతూ, గత కాలంలో చదువుకుంటే ఉద్యోగం వస్తుంది అనుకునేవాళ్ళని కానీ ఈ రోజుల్లో చదువుకాకుండా నైపుణ్యాలు ఉన్న వారికే ఉపాధి ఇవ్వడం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరూ చదువుతోపాటు ఇతర నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. సి ఎస్ ఆర్ ద్వారా మొబైల్ రిపేరింగ్ పై ఉచిత శిక్షణ ఏర్పాటు చేయటం ఎంతో అభినందినీయమన్నారు. ప్రస్తుత కాలంలో మొబైల్ ఫోన్ లేని మనిషి లేడని ప్రతి ఒక్కరికి నిత్యవసరమైందని కావున శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు శిక్షణను పూర్తి స్థాయిలో వినియోగించుకొని లబ్ధి పొందాలి అన్నారు. ఈ సందర్భంగా రెక్టార్ ఆచార్య ఆర్ శివరాం ప్రసాద్ మాట్లాడుతూ, గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా సిఎస్ఆర్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్యూ పాలకమండల సభ్యులు ఆచార్య త్రిమూర్తి , ఆచార్య పి సుధాకర్, సిఎస్ఆర్ సీనియర్ ప్రోగ్రామ్ ఆఫీ సర్ డాక్టర్ ఎం వెంకటరమణ మరియు శిక్షణ పొందే 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శిక్షణను ఎక్స్ఎల్ఆర్ సహకారంతో నిర్వహించబడుతుందని తెలియజేశారు.

# రైల్వే స్థలాల్లో 5 వేల మొక్కలు నాటేందుకు శ్రీకారం




**గుంటూరు, 10 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గుం టూరు రైల్వే ఖాళీ స్థలాలు, ఎకో పార్కో 5 వేల మొక్కలు నాటేందుకు పౌర సంస్థలు ముందుకొచ్చాయి. ఈ మేరకు డిఆర్ఎం సుదేష్ణ సేన్ ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ నెల 16న ఉదయం 7 గంటలకు ఎకో పార్క్ మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించనున్నారు. నాటిన మొక్కలను సంరక్షించి పెద్ద వృక్షాలుగా తీర్చిదిద్దుతామని సంస్థల ప్రతినిధులు తెలిపారు. గుంటూరులో పచ్చదనం పెంపొందించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని డిఆర్ఎం అన్నారు.

# అభివృద్ధిలో రోల్ మోడల్ గా..

## రూ.2 కోట్లతో డ్రెయిన్లు, మంచినీటి పైపులైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు, 10 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** అభివృదికి నూతన అధ్యాయం లిఖిస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. సోమవారం స్థానిక జామియా నగర్, అరుంధతి నగర్ ప్రాంతాల్లో అవుట్ ఫాల్ డ్రెయిన్, మంచినీటి పైపు లైన్ల నిర్మాణానికి రూ.2 లక్షలతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ, నియోజకవర్గంలో డ్రెయిన్లు, రోడ్లు, మంచినీటి పైపు లైన్ల నిర్మాణం వేగవంతంగా చేపడుతున్నామని తెలిపారు. అందులో భాగంగా జామియా నగర్ లో రూ.1.50 లక్షలతో అవుట్ ఫాల్ డ్రెయిన్ నిర్మించబోతున్నామని చెప్పారు. అరుంధతి నగర్, మంగళదాస్ నగర్, అంబేద్కర్ నగర్, రాజగోపాల్ నగర్ ప్రాంతాలను కలుపుతూ రూ.50 లక్షలతో మంచి నీటి పైపు లైను ఏర్పాటు చేస్తామన్నారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి పదేళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శించారు. ప్రధాన ప్రాంతాల్లో సైతం రోడ్లు నిర్మాణం చేపట్టిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మారుమూల కాలనీలకు మంచినీళ్లు కూడా అందించలేదని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో రూ.350 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. వంద కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటున్నామని, నియోజకవర్గాన్ని అభి



వృద్ధిలో రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చామని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేశామని తెలిపారు. తల్లికి వందనం అమలుతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేసేందుకు రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి బాటలు వేశారన్నారు. ఇప్పటికే గూగుల్ వంటి పెద్ద సంస్థలు రాష్ట్రానికి తరలివచ్చాయని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలియజేశారు.

# కాకినాడ ను గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి

## జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్

**కాకినాడ బ్యూరో, 10 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** కాకినాడ నగరాన్ని హరితవనంగా, గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ దృడ సంకల్పంతో కృషి చేయాలని జిల్లా యూత్ రెడ్ క్రాస్ కమిటీ చైర్మన్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక రాజా ట్యాంకు వద్ద ఉన్న వివేకానంద పార్కు వద్ద యూత్ రెడ్ క్రాస్, జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ కాకినాడ పట్టణ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, మున్సిపల్ కమిషనర్ ఎన్వీవీ. సత్యనారాయణ, రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ రామారావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు ఎనిమిది అడుగుల ఎత్తు కలిగిన మొక్కలను నాటారు. ఈ జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కాకినాడ నగరాన్ని మరింత పచ్చదనం తో నింపి గ్రీన్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంలో భాగంగానే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. రానున్న మూడు నుంచి నాలుగు వారాల్లో కాకినాడ నగరం చుట్టు పక్కల ఉన్న వివిధ ప్రాంతాల్లో కూడా విస్తృతంగా మొక్కలు నాటే



కార్యక్రమాలను కొనసాగుతుందని వెల్లడించారు. ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో కాకినాడ పట్టణవాసులు స్వచ్ఛందంగా పాల్గొని గ్రీన్ కాకినాడ సాధనకు కృషి మమమచేయాలని కోరారు. కాకినాడ నగరంలో పచ్చదనం పెంపొందించేందుకు రెడ్ క్రాస్ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు,యువత సహకరించాలని జేసీ పిలుపునిచ్చారు. కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ కాకినాడ పట్టణంలో పచ్చదనం పెంపొం



దించడం, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని పేర్కొన్నారు. మొక్కలను నాటడం అభినందనీయమని, కేవలం మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను కూడా యువత తీసుకోవాలని పిలుపునిచ్చారు. పట్టణాన్ని హరిత కాకినాడగా తీర్చిదిద్దడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్యదర్శి శివకుమార్, యువజన విభాగం యూత్ రెడ్ క్రాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అక్రమాలపై వైఎస్సార్‌సీపీ సమరభేరి

## కాకినాడలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**కాకినాడ బ్యూరో, 10 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలను నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కాకినాడ నగరంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆనందభారతి గ్రౌండ్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ, వైఎస్సార్ బ్రిడ్జి డౌన్‌లోని దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా డీఎస్సీ అక్రమాలపై వైఎస్సార్‌సీపీ నిరంతర నిరసన దీక్షలు చేపడుతోంది. విద్యార్థుల భవిష్యత్తును తొక్కేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజావ్యతిరేక పాలన సాగిస్తోంది. నిరుద్యోగుల ప్రయోజనాలను కాపాడేందుకే ఈరోజు కాకినాడలో భారీ ర్యాలీ నిర్వహించాం" అని స్పష్టం చేశారు. పదహారేళ్ళ ఉద్యోగాలు ఇచ్చామని ప్రభుత్వం సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో సచివాలయ వ్యవస్థ ద్వారా దాదాపు నాలుగు లక్షల ఉద్యోగాలను రూపాయి అవినీతి మచ్చ లేకుండా పారదర్శకంగా భర్తీ చేశారని గుర్తు చేశారు కానీ నేడు కేవలం 16 వేల ఉద్యోగాలు నియ




మకంలోనే తీవ్ర వివాదాలు అక్రమాలు వెలుగులోకి వచ్చాయని మండిపడ్డారు డీఎస్సీ నియమకల్లో జరిగిన అక్రమాలపై తక్షణం సిబిఐ చేత సమగ్ర విచారణ జరిపించాలి విచారణ పూర్తయ్యే వరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని నైతిక బాధ్యత వహించి సిబిఐ విచారణకు సిద్ధపడితేనే ప్రభుత్వం తమ నిజాయితీని నిరూపించుకున్నట్లు అవుతుందని స్పష్టం చేశారు మరోవైపు రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు కూడా కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని ఫీజు బకాయి చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని చెబుతున్నారని తెలిపారు దీనివల్ల విద్యార్థి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు రాగిరెడ్డి అరుణ్ కుమార్ మాట్లాడుతూ టీడీపీ హయాంలో విద్యార్థులకు, నిరుద్యోగులకు సరైన నియామకాలు జరగలేదని విమర్శించారు. కేవలం కొన్ని తాత్కాలిక పత్రాలు చూపించి విద్యార్థులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. డీఎస్సీ అక్రమాలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని, ఈ విఫల విధానాలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల సమయంలో నిరుద్యోగి యువతకు ఇచ్చిన 3 నిరుద్యోగ భృతి హామీని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని రెండేళ్లు గడుస్తున్నా దానిపై స్పందించకపోవడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి విద్యార్థులు నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల నాయకులు, శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విభాగం అధ్యక్షుడు రాగిరెడ్డి అరుణ్ కుమార్ మాట్లాడుతూ టీడీపీ హయాంలో విద్యార్థులకు, నిరుద్యోగులకు సరైన నియామకాలు జరగలేదని విమర్శించారు. కేవలం కొన్ని తాత్కాలిక పత్రాలు చూపించి విద్యార్థులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. డీఎస్సీ అక్రమాలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని, ఈ విఫల విధానాలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి (కుమార్) వైసిపి పార్టీ సిటీ అధ్యక్షురాలు సుంకర శివ ప్రసన్న విద్యాసాగర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి వెంకటలక్ష్మి, మాజీ డిప్యూటీ మేయర్ ఉదయ్, కిషోర్, కంపర బాబి, బల్ల సూరిబాబు, దీపక్, కరుణ, దుర్గాప్రసాద్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ విజిలెన్స్ తనిఖీల్లో రూ.11.80 లక్షల అపరాధ రుసుము వసూలు




**గుంటూరు, 10 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** సోమవారం విద్యుత్ శాఖ విజిలెన్స్ విభాగము మరియు ఆపరేషన్ విభాగము వారు గుంటూరు పర్యవేక్షక ఇంజనీర్ సిహెచ్.రమేష్ ఆధ్వర్యములో డి 5- గుంటూరు, ఆర్టీసీ బస్ స్టాండ్, పాత గుంటూరు, బాలాజీ నగర్, సుద్దపల్లి డొంక, ప్రగతి నగర్ నందు విస్తృత తనిఖీలు నిర్వహించారని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.పి.ఇ సిహెచ్. వెంకటేశ్వరరావు, గుంటూరు మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ పిహెచ్.ఖాన్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ తనిఖీలలో 52 మంది అధికారులు, 156 మంది సిబ్బంది, 52 బృందాలుగా ఏర్పడి 4069 సర్వీసులు తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో మొత్తము రూ. 11.80 లక్షలు అపరాధ రుసుము విధించారు. విద్యుత్ సర్వీసుల తనిఖీలు భారత విద్యుత్ చట్టం కు లోబడి ఉంటాయన్నారు. వినియోగదారులందరూ వారి ప్రేమిసెస్ లో ఉండే విద్యుత్ మీటర్లకు తప్పనిసరిగా సీలు ఉండేటట్లు నిర్ధారించుకోవాలనీ, ఒక వేళ సీలు లేక పోయినా, తుప్పు పట్టి ఊడిపోయినా, వెంటనే సంభదిత విద్యుత్ సిబ్బందికి రాత పూర్వకంగా తెలియచేయాలి. ఏ ప్రాంతంలోనైనా విద్యుత్ అధికారుల తనిఖీలలో సీలు లేకపోవుట, ఉద్దేశపూర్వకంగా వాటిని తొలగించుట, గాట్లు పెట్టుట వంటివి గమనించినచో విద్యుత్ చౌర్యంగా నిర్ధారించి కేసులు నమోదు చేయటం జరుగుతుంది. భారత విద్యుత్ చట్టం సెక్షన్ 135 ప్రకారం పనిచేయని మీటరు నుండి విద్యుత్ వాడుకున్నా, ఉండవలసిన మీటరుకు బదులు వేరే మీటరు పెట్టి సీలు లేకపోయినా విద్యుత్ చౌర్యం నిర్ధారణ అయినట్లే భావించబడుతుంది. మొదటి సారి తప్పిదానికి కాపౌండింగ్ పద్ధతిలో అపరాధ రుసుం చెల్లించినచో కేసు నుండి విడిచి పెడతారు. రెండవసారి తప్పిదానికి అరస్ట్‌చేసిరిమాండ్‌కి పంపి కఠినంగా వ్యవహరిస్తారు. అపరాధ రుసుము కట్టలేని పరిస్థితులలోరెవెన్యూ రికవరి చట్టం ఉపయోగించి ఆస్తులు జప్తు చేయుదురు. మొదటి సారికి తప్పిదానికి మూడు రెట్లు, రెండవసారికి తప్పిదానికి ఆరు రెట్లు జుర్మానా విదించే అవకాశం విద్యుత్ చట్టంలో ఉన్నది. విద్యుత్ చౌర్యం సామజిక నేరం అని విద్యుత్ చౌర్యం పై ఫిర్యాదులను పూర్తి వివరాలతో 9440812263, 9440812361 నెంబర్లకు నేరుగా లేదా వాట్స్ యాప్ ద్వారా సంప్రదించవచ్చు అని తెలిపారు. సమాచారం అందించిన వివరాలను గోప్యముగా ఉంచబడతాయని అన్నారు. ఈ దాడులలో ఆపరేషన్ విభాగ డి.ఈ.ఈ పి. రమేష్ డి.పి.ఇ (విజిలెన్సు) డి.ఈ.ఈ లు ఎన్. మల్లిఖార్జున ప్రసాద్, కె. రవికుమార్, ఆపరేషన్ విభాగ ఏఈ ఎస్ కె. మస్తాన్, డి.పి.ఇ (విజిలెన్సు) ఏ.ఈ.ఈ లు యు. శివశంకర్, ఎం.సతీష్ కుమార్ మరియు ఆపరేషన్ డీఈఈ మరియు ఏఈఈ లు పాల్గొన్నారు.

# బాపట్ల నియోజకవర్గంలో పర్యటించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు





**బాపట్ల, 10 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి :** బాపట్ల నియోజకవర్గ పిట్టలవానిపాలెం మండలం చందోలులోని శ్రీ భగళాముఖి అమ్మవారి ఆలయం వద్ద కూటమి ప్రభుత్వం చేపట్టిన 'రెండేళ్ల నమ్మకం-సంక్షేమం-అభివృద్ధి, ఇంటింటికీ తెలుగుదేశం' ప్రచార కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రచారంలో భాగంగా చందోలు గ్రామస్తులు తాగునీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, తక్షణమే స్పందించి నూతన పైప్‌లైన్లు, ఫిల్టర్ పాయింట్ల ఏర్పాటుకు రూ. 7.50 లక్షల నిధులు మంజూరు చేశారు. అనంతరం బాపట్ల పట్టణంలోని గులాంహుసేన్ తోటలో నిర్వహించిన శ్రీ పోలేరమ్మ, శ్రీ జాలమ్మ అమ్మవార్ల మొక్కుబడి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే. ప్రజలందరికీ అమ్మవార్ల ఆశీస్సులు కలగాలని ఆకాంక్షించారు. అలాగే శ్రీ సువర్చలా సమేత ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం నిమిత్తం రూ. 51,116/- విరాళం చెక్కును అందజేసిన పుల్లగండం వెంకట శ్రీనివాసరావు - కల్పన దంపతులను విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ (రూ4) కార్యాలయంలో ఎమ్మెల్యే అభినందించారు.

# ఆర్అండ్‌బీ జూనియర్ అసిస్టెంట్ సాయి లక్ష్మి ఇంట్లో వ్యభిచార దందా!

వాకలాపూడిలో పోలీసుల దాడి
సాయి లక్ష్మి, సహనిందితుడు అరెస్టు
తెలంగాణ మహిళను రెస్క్యూ చేసిన పోలీసులు
ముగ్గురు కస్టమర్లు పట్టివేత
మహిళలను సమకూర్చిన
మూడో నిందితుడు పరారీ
గాలింపుముమ్మరం
ఆగస్టు 2నే ఈఈకి లేఖ రాసిన
సీఐ చాళుమూరి ప్రకాష్
ఎనిమిది రోజులైనా కదలని ఫైలు
సర్కారు ఉద్యోగినేనా ఇది అని విస్మయం వ్యక్తం చేస్తున్న అధికారులు
ఇంకా విధుల్లోనే సాయి లక్ష్మి..
చర్యలపై నీళ్లు నమిలుతున్న ఆర్ అండ్ బి ఎస్ఈ



**కాకినాడ బ్యూరో, 10 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** పగలంతా సర్కారు ఫైళ్లు తిప్పే ఆ చేతులే, రాత్రి కాగానే వ్యభిచార దందాకు అడ్డా నడిపాయంటే నమ్మశక్యంగా లేకపోయినా ఇది నిజం. కాకినాడ రూరల్ మండలం వాకలాపూడి గ్రామంలో నడుస్తున్న ఓ రహస్య దందాపై సర్పవరం పోలీసులు ఈనెల 1న దాడి చేయగా, ఆర్అండ్‌బీ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఓ మహిళా ఉద్యోగినే ఇందులో సూత్రధారిగా బయటపడింది. ఈ విషయం తెలిసి అధికార వర్గాలే నోరెళ్లబెట్టాయి.

**సంగతేంటంటే..** మధురాపురం, వాకలాపూడి గ్రామంలోని డోర్ నెంబర్ 4-67/3 అద్దె ఇంటిపై చాలా రోజులుగా అనుమానం ఉంది. బయటకు మామూలు ఇంటిలానే కనిపించినా, లోపల నడుస్తున్నది మాత్రం వేరే వ్యవహారమని విశ్వసనీయ సమాచారం అందటంతో సర్పవరం సీఐ చాళుమూరి ప్రకాష్ రంగంలోకి దిగారు. మధ్యవర్తులు, సిబ్బందిని వెంటబెట్టుకుని ఈనెల 1న మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో ఆఇంటిపై అనుకోకుండా దాడిచేశారు. లోపలికి వెళ్లేసరికి అసలు గుట్టు రట్టైంది. రేపూరు గ్రామానికి చెందిన రాంభట్ల సాయిలక్ష్మి అలియాస్ వేదుల వెంకట నాగ సూర్య నరసాయి (57), జగ్గంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన కరణం నాగేంద్రబాబు అలియాస్ వంశీ (25).. ఈ ఇద్దరూ కలిసి ఆ ఇంటిని వ్యభిచార అడ్డాగా మార్చేసినట్టు తేలింది. తెలంగాణనుంచి తీసుకొచ్చిన 32ఏళ్ల మహిళను బాధితురాలిగా గుర్తించి పోలీసులు రక్షించగా, ముగ్గురు కస్టమర్లు కూడా చేతికి చిక్కారు. విచారణలో ఇద్దరు నిందితులు నోరు జారారు. ఇంటిని తామే అద్దెకు తీసుకున్నామని, ఒంగోలుకు చెందిన కుంచల అంకమరావు అలియాస్ శ్రీనివాస్ సాయంతో వ్యభిచారం నడుపుతున్నామని పోలీసుల ముందు ఒప్పుకున్నారు. మహిళలను వలలో వేసి తెచ్చే పనిలో ఉన్న అంకమరావు మాత్రం పోలీసుల కళ్లుగప్పి ఇప్పటికీ పరారీలోనే ఉన్నాడు. సంఘటనా స్థలంలో మూడు సెల్‌ఫోన్లు, రూ. 1,000 నగదు, కండోమ్ ప్యాకెట్లు దొరికాయి. సర్పవరం పోలీస్ స్టేషన్‌లో బీఎన్ఎస్ సెక్షన్ 144(2) ఆర్‌డబ్ల్యూ 3(5)తో పాటు, ఇమ్మోరల్ ట్రాఫిక్ (ప్రివెన్షన్) చట్టం సెక్షన్లు 3(2)(ఎ), 4(1), 5(1)(ఎ), 7(1)(బి) కింద కేసు (నెంబర్ 244/2026) నమోదైంది. అసలు కథ ఇక్కడే మలుపు తిరిగింది. ప్రధాన నిందితురాలు సాయి లక్ష్మి మామూలు మనిషేమీ కాదు, కాకినాడలోని రోడ్లు భవనాల శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా సర్కారు జీతం తీసుకుంటున్న ఉద్యోగినే! ఇది తెలియగానే సర్పవరం సీఐ చాళుమూరి ప్రకాష్ ఆలస్యం చేయలేదు. ఆగస్టు 2నే ఆర్అండ్‌బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు లేఖ రాశారు. ఎఫ్ఐఆర్ ప్రతిని జతచేసి, సర్వీసు నిబంధనల ప్రకారం తగిన శాఖాపరమైన చర్య తీసుకోవాలని కోరారు. కానీ ఈ లేఖ ఈఈ కార్యాలయానికి చేరేసరికే ఎనిమిది రోజులు గడిచిపోయి ఈనెల 10 అయిపోయింది. ఇంత సున్నితమైన అంశంపై కూడా ఫైలు కదలడానికి ఇన్ని రోజులా అన్న ప్రశ్న ఇప్పుడు అందరి నోళ్లలో నానుతోంది. ఇలాంటి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగిపై ఏపీ సివిల్ సర్వీసెస్ నిబంధనలు-1991లోని నిబంధన 8 ప్రకారం సస్పెన్షన్ వేటు వేయాలన్నది స్పష్టమే. అయితే 48 గంటలలోపే స్టేషన్ బెయిల్ రావడంతో, ఆటోమేటిక్‌గా వర్తించే 'డీమ్డ్ సస్పెన్షన్' నిబంధన ఆమెకు వర్తించకపోవచ్చు. కానీ కేసు దర్యాప్తులో ఉన్నందున, తనంతట తానే విచక్షణాధికారంతో సస్పెన్షన్ ఆర్డర్ ఇచ్చే అధికారం ఆర్‌డబి సూపరింటెండెంట్ ఇంజనీర్ కి ఉందని న్యాయ వర్గాలు గుర్తు చేస్తున్నాయి. ఇంత సీరియస్ కేసులో నిందితురాలు ఇంకా విధుల్లో కొనసాగుతుండటం ఎంతవరకు సబబో ఈఈ, ఎస్ ఈ నే సమాధానం చెప్పాల్సి ఉంది. ప్రస్తుతానికి కేసు దర్యాప్తు దశలోనే ఉంది. నిందితులపై ఆరోపణలు కోర్టులోనే రుజువు కావాలని, తుది తీర్పు అక్కడే వెలువడుతుందని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. కానీ సర్కారు కొలువులో ఉంటూ ఇలాంటి దందాలు నడిపేవారిపై శాఖలు ఎంత వేగంగా స్పందిస్తాయన్నదే ఇప్పుడు అసలు ప్రశ్న?.

# క్విట్ ఇండియా స్ఫూర్తితో చెరుకుపల్లిలో ప్రజా సంఘాల ' జైల్ భరో '




**చెరుకుపల్లి, 10 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో చెరుకుపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 'జైల్ భరో' ఆందోళన నిర్వహించారు. "సమస్యలు పరిష్కరించండి లేదా జైల్లో పెట్టండి" అని నినాదాలు చేస్తూ నిరసన తెలిపిన ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం నాయకులు మర్రివాడ వెంకట్రావులతో పాటుపలువురు ప్రజా సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 1942 క్విట్ ఇండియా పోరాట స్ఫూర్తితోనే నేటి రైతు, కార్మిక సమస్యలపై పోరాడుతున్నామని, విదేశీ వాణిజ్య ఒప్పందాల వల్ల వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులు పెరిగిపోవడంతో దేశంలో అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు అప్పులపాలై ఆత్మహత్యలకు గురవుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే వ్యవసాయ, కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌతరపు సీతారామయ్య, కె. శివ రామకృష్ణ, విష్ణుమొలకల శ్రీనివాసరావు, వంగర శ్రీనివాసరావు, వీర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముందస్తు ఏర్పాట్లు




ముందస్తు ఏర్పాట్లు పరిశీలించిన కాకినాడ జిల్లా అధికార యంత్రాంగం

**కాకినాడ బ్యూరో, 10 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** 2026 ఆగష్టు 15న జరుపుకోనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లను కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్, పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా వేడుకలు నిర్వహించేందుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ తదితర ఏర్పాట్లపై అధికారులు సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ మరియు ఇతర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై రాష్ట్రస్థాయిలో నోడల్ అధికారుల పర్యవేక్షణ


అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్ సూచన

**కాకినాడ బ్యూరో, 10 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో నోడల్ అధికారులను నియమించి నిరంతర పర్యవేక్షణ చేస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్ అన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం అందించాలని అన్నారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ లోని వివేకానంద హాలులో జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, డీఆర్ఓ డా.టి.తిప్పే నాయక్, లతో పాటు డ్వామా పిడి మధుసూదన్, డీఆర్డీఏ పీడీ జి.శ్రీనివాస రావు,





బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ. శ్రీనివాసరావు, జిల్లా స్వర్ణ గ్రామ, వార్డు అధికారి జె.వేణుగోపాల్, డీడీఓ పి.వాసు దేవర రావు తదితరులు కాకినాడ జిల్లా నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలు,వినతులు స్వీకరించారు. అర్జీల స్వీకరణ కు ముందు గా జిల్లా కలెక్టర్ జిల్లా అధికారుల తో గతంలో పీజీఆర్ఎస్ ద్వారా అందిన అర్జీలకు తీసుకున్న చర్యలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాఫిర్యాదుల పరిష్కారవ్యవస్థ ద్వారా ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరి గా క్షేత్రస్థాయిలో పరిశీలనచేసి నాణ్యమైన పరిష్కారం అందించాలని సూచించారు. పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో నోడల్ అధికారులను నియమించి నిరంతర పర్యవేక్షణ చేస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. అర్జీదారులు కార్యాలయానికి వచ్చినప్పుడు వారి సమస్యలను శ్రద్ధగా విని, సరైన అవగాహన కల్పిస్తూ అవసమైన సలహాలు అందించాలి పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, అర్జీలు ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులోపుపరిష్కారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం




మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు




**కాకినాడ రూరల్, 10 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ప్రజల సంక్షేమమే పరమావధిగా రాష్ట్రంలో పారదర్శకమైన, సమర్థవంతమైన పాలన అందుతోందని మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు ఉద్ఘాటించారు. కాకినాడ కార్పొరేషన్ పరిధిలోని 49వ వార్డులో నిర్వహించిన "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వ సంక్షేమ విజయాలను మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావుతో కలిసి ఆయనప్రజలకు వివరించారు. కాకినాడ రూరల్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు స్థానిక నివాసాలలో పర్యటించి, గత రెండేళ్ల కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను తెలియజేసే అవగాహన కరపత్రాలను నివాసితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడిన నాయకులు, సమాజంలోని ప్రతి వర్గానికీ న్యాయం చేయడమే ప్రభుత్వ ప్రాథమిక బాధ్యతని స్పష్టం చేశారు. ముఖ్యంగా రైతాంగానికి పెట్టుబడి సాయం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం అనేక సంస్కరణలు అమలు చేస్తోందని తెలిపారు. ప్రచారంలో భాగంగా స్థానికుల నుంచి విశేష స్పందన లభించగా, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ కూటమి నాయకులు ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ముదునూరి రామలింగరాజు, పెనుమర్చి బంగార్రాజు, పాలిక ఉషారాణి, సూర్య ప్రకాష్, పలివెల త్రిమూర్తులు గాయత్రి, లక్ష్మణరావు, కే సూర్య ప్రకాష్, వానపల్లి చందా, టేకుమూడి శ్రీను, పుష్కల నాగరాజు, మద్దాల రామరావు, మద్దెల సువర్ణ రాజు, కొండా వినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ ధర్నా చౌక్‌లో 17న 'భీమ్ జెన్-జెడ్' సామూహిక నిరాహార దీక్ష

ఎస్సీ, ఎస్టీలు తరలిరావాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ పిలుపు




**రేపల్లె, 10 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గత వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన 26 దళిత, గిరిజన సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా వాటిని పట్టించుకోకపోవడంపై నిరసనగా ఈనెల 17న ఉదయం 10:30 గంటలకు విజయవాడ ధర్నా చౌక్ వద్ద 'భీమ్ జెన్-జెడ్' సామూహిక నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు జైభీమ్ రావ్ భారత్ పార్టీ నాయకులు తెలిపారు. రేపల్లెలోని పార్టీ కార్యాలయంలో కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించిన సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి దోవా రమేష్ రాంజీ, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పర్రే కోటయ్య మాట్లాడుతూ... జైభీమ్ రావ్ భారత్ పార్టీ అధ్యక్షుడు, హైకోర్టు ప్రముఖ న్యాయవాది జడా శ్రావణ్ కుమార్ సారథ్యంలో జరగనున్న ఈ దీక్ష ద్వారా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల దారిమళ్లింపు, బుక్ బ్యాంక్ పథకం రద్దు, ఎస్సీ/ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రాయితీల్లో కోత వంటి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. హక్కుల సాధన కోసం జరగనున్న ఈ పోరాటానికి ఎస్సీ, ఎస్టీ వర్గాలు, విద్యార్థులు, యువత మరియు ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# 14న వికాస సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా

కరపత్రాలను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




**కాకినాడ బ్యూరో, 10 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఈనెల 14వతేదీన కాకినాడ జిల్లా ప్రత్తిపాడు శాసనసభ్యులు వరుపుల సత్య ప్రభరాజా ఆధ్వర్యంలో వికాస సంస్థ చే నిర్వహించబడే జాబ్ మేళా కరపత్రాలను సోమవారం పీజీఆర్ఎస్ హాల్ నందు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ విడుదల చేశారు.ఈ నెల 14 వ తేదీ నిర్వహించే జాబ్ మేళా నందు సుమారు 1559 ఉద్యోగ అవకాశాలు తో సుమారు 12000/- నుండి 40000/- జీతం తో కూడిన 35 కంపెనీలు పాల్గొను చున్నాయని,ఉ. 9 గంటల నుండి జాబ్ మేళా నిర్వహించబడునని, ఈ జాబ్ మేళా నందు పాల్గొను అభ్యర్థులు జాబ్ మేళా నందు ఎంపిక కాబడినచో అభ్యర్థులకు అదే రోజు నియామక పత్రాలు శాసన సభ్యుల వారి చేతులమీదుగా అందచేయబడును. ఈ జాబ్ మేళా నందు పాల్గొనే అభ్యర్థులు ఎవరికి ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదు ఇది పూర్తిగా ఉచితం మరిన్ని వివరాలకు www.vikasajobs.com వెబ్సైట్ నందు సంప్రదించ వచ్చు. ఈ కార్యక్రమం నందు వికాసా ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.లచ్చారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# 32 మంది గర్భిణులు కి ఆరోగ్య పరీక్షలు : వైద్యాధికారి డా. పావని



**కొత్తవలస, 10 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి :** విజయనగరం జిల్లా కొత్తవలస మండలం పి.హెచ్.సి వియ్యంపేట లో ప్రధాని మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 32 మంది గర్భి నీలను తనిఖీ చేసి, అందరికీ బీపీ, షుగర్, హెచ్. బి, హైట్, వెయిట్, మూత్ర పరీక్షలు చేసి ఉచితంగా చేసి ఐరన్, బి. కాంప్లెక్, కాల్షియం మాత్రలు ఇచ్చినట్లు పి. హెచ్. ఎన్. జగదంబ, హెచ్. వి. పద్మావతి తెలిపారు. 13 మంది హై రిస్క్ గర్భిణీలు ఉన్నట్లు తెలిపారు. 5 గురికి ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్లు ఇచ్చినట్లు తెలిపారు." ఏ తల్లీ జన్మనిస్తూ మరణించకూడదని, ఏ బిడ్డా మరణించడానికై జన్మించారాదని తెలిపారు. మాతా, శిశు మరణాలు జరగకుండా ఉండాలని తెలిపారు. ఎర్లీ రిజిస్ట్రేషన్ జరగాలని, బాల్య వివాహాలు జరగకూడదని తెలిపారు. రక్తహీనత రాకుండా పాలు, గుడ్లు, బెల్లం, రాగి మాల్ట్, మునగాకు, దానిమ్మ పండ్లు, పప్పు చెక్కేలు, వంటి పౌష్టికాహారం తీసుకోవాలని ఆరోగ్య విద్య అందించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ విజయ, లాబ్ టెక్నీషియన్ సంతోష్, ఫార్మసీ ఆఫీసర్ ఆశ జ్యోతి, ఎమ్, ఎల్. హెచ్. పి. లు, ఏ ఎన్. ఎమ్స్, పాల్గొన్నారు.

# రైతు కార్మిక సమస్యలను పరిష్కరించండి.. లేకపోతే జైల్లో పెట్టండి



**రేపల్లె, 10 ఆగష్టు 2026, భారత ప్రతినిధి న్యూస్ :** ?క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశవ్యాప్త 'జైల్ భరో' పిలుపులో భాగంగా రేపల్లె తాలూకా ఎదురు రోడ్డుపై రైతు, కార్మిక మరియు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన రాస్తారోకో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిరసనకారులు "సమస్యలైనా పరిష్కరించండి లేదా జైల్లోనైనా పెట్టండి" అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు బాపట్ల జిల్లా కోశాధికారి సిహెచ్. మణిలాల్ మాట్లాడుతూ, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని విదేశీ వాణిజ్య ఒప్పందాలకు కుదవబెడుతూ, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా రైతాంగాన్ని దగా చేస్తోందని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకపోగా నిత్యావసరాల ధరలు పెంచి సామాన్యుల నడుం విరుస్తోందని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చడం, ఎల్ఐసి, రైల్వే, బ్యాంకింగ్ వంటి ప్రభుత్వ రంగాలు, రూ. వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కార్పొరేట్లకు దారాదత్తం చేయడం దారుణమని, ప్రభుత్వాలు తమ ప్రజావ్యతిరేక విధానాలను మానుకోకపోతే మరో స్వదేశీ 'క్విట్ ఇండియా' ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు కొప్పుల గోపి, కె.ఝాన్సీ, జె.ధర్మరాజు, సిహెచ్.దానియేలు, బి.మల్లి, కె.రమేష్, వై. కిషోర్ తదితరులు పాల్గొన్నారు. కాగా, రాస్తారోకో నిర్వహించిన పలువురు నేతలను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేసి, స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# ఘనంగా సిమ్స్ కాలేజ్ డైరెక్టర్ భరత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు




**గుంటూరు, 10 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గుంటూరులో సిమ్స్ కాలేజీ డైరెక్టర్ భీమనాదం భరత్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన సతీమణి, సిమ్స్ విద్యాసంస్థల సెక్రటరీ శ్రీమతి శిరీష, మేనేజర్ రాంబాబు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్మదినాన్ని పురస్కరించుకొని విద్య సంస్థ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులు బాజీ, కృష్ణ, మిత్రబృందం పాల్గొని పుట్టిన రోజును ఎంతో ఘనంగా నిర్వహించారు.

# కోగంటి సత్యం ను పరామర్శించిన అల్తాఫ్ బాబా

### కోగంటి సాంబశివరావు మృతి పట్ల తీవ్ర సంతాపం



**విజయవాడ, 10 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యం పెద్దన్నయ్య అయినటువంటి కోగంటి సాంబశివరావు అనారోగ్యంతో ఆగస్టు 1న మృతి చెందారు. దీంతో సోమవారం విజయవాడలోని వారి స్వగృహంలో కోగంటి సత్యం ను కలిసి పరామర్శించారు. వారి పెద్దన్నయ్య మృతి పట్ల తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. సాంబశివరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకుమనోధైర్యం ఇవ్వాల్సిందిగా భగవంతుని ప్రార్థించారు.

# ఘనంగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పి.వి.ఎన్ మాధవ్ జన్మదిన వేడుకలు

### గొల్లపూడి రామాలయం లో బిజేపి నేతల విశిష్ట పూజలు



**మైలవరం, 10 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ జన్మదిన వేడుకలను మైలవరం నియోజకవర్గం సీనియర్ నాయకులు నూతులపాటి బాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్లపూడి లోని రామాలయం లో విశిష్ట పూజలు జరిపారు, ఈ కార్యక్రమం లో దుద్దుకూరి తిరుపతి నాయుడు, ఎమ్.వి. రాజేంద్ర కుమార్, కాటంనేని చైతన్య, బెనర్జీ, సత్తిరాజు, రంజిత్, మహిళా కార్యకర్తలు పాల్గొని, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులకు ఆయురారోగ్యాలతో ఉండాలని, పార్టీ ని రాష్ట్ర ప్రజలకు చేరువ చేస్తున్న మాధవ్ కు ఆ శ్రీరామ చంద్రమూర్తి ఆశీస్సులు ఉండాలని కోరామని తెలిపారు.

# రాయపూడిలో స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లును పరిశీలించిన జిల్లా కలెక్టర్



**గుంటూరు, 10 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** తుళ్లూరు మండలం రాయపూడి ఆర్డీ పరేడ్ గ్రౌండ్లో ఈ నెల 15న నిర్వహించనున్న రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను కలెక్టర్ సాయి కాంత్ వర్మ, ఎస్పీ వకుల్ జిందల్ సోమవారం పరిశీలించారు. వేదిక నిర్మాణం, భద్రత, పార్కింగ్, తాగునీరు తదితర సదుపాయాలను సమీక్షించారు. సీఎం చంద్రబాబు హాజరవుతున్న నేపథ్యంలో పటిష్ఠ భద్రత చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు ఎస్పీ రవికుమార్, డీఎస్పీ మురళీ కృష్ణ, సీఐ కే. శ్రీనివాసరావు, ట్రాఫిక్ సిఐ కోటేశ్వరరావు, సిఆర్డిఏ అధికారులు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సారా డెంటల్ హాస్పిటల్ ప్రారంభం

**గుంటూరు, 10 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గుంటూరు నగరం లోని పాత గుంటూరు డిఆర్ స్టేడియం సమీపంలోని ఎస్బిఐ బ్యాంక్ బ్రాంచ్ సమీపంలో నూతనంగా సోమవారం డెంటల్ హాస్పిటల్ ప్రారంభమైంది. హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ నగ్మా కాశీనా తో పాటు పలువురు ఇతిహాజరయ్యారు హాస్పిటల్ ను లాంఛనంగా లాంచనంగా ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ప్రారంభించారు. హాస్పిటల్లోని వివిధ డెంటల్ పరికరాలను ఆయన ఆరంభించారు. ఇబ్బంది ఉద్యోగులను అభినందించారు నగరంతో పాటు రాజధాని వాస్తులు అందరికీ ముఖ్యంగా పాత గుంటూరు ఓల్డ్ క్లబ్ రోడ్ లో పరిసర ప్రాంతాల్లో వాసులందరికీ దంత వైద్య సేవలను



అందుబాటులోకి ఉంచడం పట్ల నమ్మ దంపతులను అభినందించారు. అలాగే పలువురు అతిథులు ఇచ్చేశారు. గుంటూరు నగర తూర్పు నియోజకవర్గం జిల్లా కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీ జనసేనతో పాటు స్థానిక నాయకులు వివిధ పార్టీ నాయకులు వైద్య రంగ ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగ్మా తో పాటు అతిథులు మాట్లాడుతూ గుంటూరు తో పాటు రాజధాని వాసులు అంతా వైద్యశాలను పారదర్శకంగా ప్రణాళికంగా ప్రపంచ స్థాయి అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో అందుబాటులోకి వచ్చారనిఆసేవల్ని అందుబాటులోకి ఉంచాలని కోరారు. అనంతరం నగ్మా మీడియాతో మాట్లాడారు డెంటల్ హాస్పిటల్ ప్రారంభించిన సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను ఆమె ప్రకటించారు.

# కూటమి ప్రభుత్వ డిఎస్సి అక్రమాలపై వైఎస్సార్సీపీ ఆగ్రహం

### రేపల్లె నియోజకవర్గంలో పీటా నాగమోహన్ కృష్ణ నాయకత్వంలో భారీ బైక్ ర్యాలీ

**రేపల్లె, 10 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, కూటమి ప్రభుత్వంలో జరిగిన డిఎస్సి అక్రమాలకు నిరసనగా రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహన్ కృష్ణ నాయకత్వంలో నియోజకవర్గంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఋజ నిర్వహణలో తీవ్ర అక్రమాలు జరిగాయని, లక్షలాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ఈ ప్రభుత్వం ఆడుకుంటోందని ధ్వజమెత్తారు. ఈ వైఫల్యానికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలని, బాధిత అభ్యర్థులకు మరియు నిరుద్యోగులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. డిఎస్సి అభ్యర్థులు, విద్యార్థులు మరియు ప్రజల అనూహ్య స్పందనతో అత్యంత విజయవంతంగా సాగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అడపా శేషు, యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు మెరుగు చందన్ నాగ్, గుడిపాటి శ్రీనివాసరావుతో పాటు వివిధ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.







# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదుల స్వీకరణ



### సత్వర పరిష్కారానికి జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాలు

**కాకినాడ బ్యూరో, 10 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో (సోమవారం) నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, మొత్తం 56 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిలో భూ తగాదాలు 24, కుటుంబ కలహాలు 10, ఇతర విభాగాలకు చెందినవి 22,గా గుర్తించబడ్డాయి. ఈ సందర్భంగా ఎస్పీ సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులను ఆదేశిస్తూ ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని 7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి తగిన పరిష్కారం చూపాలని వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను విన్న ఎస్పీ ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యమని ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో కాకినాడ జిల్లా పోలీసులు పూర్తి నిబద్ధతతో పని చేస్తున్నారని తెలిపారు.

# పిజిఆర్ఎస్ లో 199 ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ




**గుంటూరు, 10 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గుంటూరు పిజిఆర్ఎస్లో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ 199 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుపై నిష్పాక్షికంగా విచారణ జరిపి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదు పరిష్కారం అనంతరం బాధితులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా బాధ్యతతో పోలీసింగ్ అందించాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమణమూర్తి, జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి, సిసిఎస్ డిఎస్పి శివాజీ, ఈస్ట్ డిఎస్పి. సీతారాం, పి జి ఆర్ ఎస్ సి ఏ బిలాలుద్దీన్ తో పాటు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నాయీబ్రాహ్మణులకు చట్టసభలలో అవకాశం కల్పించాలి

### ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు

**గుంటూరు, 10 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** స్వాతంత్ర సిద్ధించి ఎనిమిది దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ నాయీ బ్రాహ్మణులను ఓట్లు వేసే యంత్రాలుగనే వినియోగించుకుంటున్నారు తప్ప చట్టసభలలో అవకాశాలు కల్పించిన దాఖలాలు లేవని ఆంధ్రప్రదేశ్ లో శాసనమండలి స్థానాలు ఖాళీ అవుతున్న దృష్ట్యా రాజకీయ వ్యవస్థకుగురైన నాయీబ్రాహ్మణులకు చట్టసభలలోఅవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు నేడు ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ పాలనలో పద్మశాలి వడ్డెర తదితర బీసీ సామాజిక వర్గానికి చెందిన వారికి ఎక్కువ సామాజిక వర్గానికి రెండు ఎమ్మెల్సీలు ఇవ్వడం జరిగిందని నాయి బ్రాహ్మణులకు మాత్రం ఎమ్మెల్సీ ఇస్తామని చెప్పి హామీ ఇచ్చి కూడా అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి మొండి చేయి చూపించారని ఆవేదన వ్యక్తం



చేశారు. దేశానికి స్వతంత్రం వచ్చి 80 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ నాయీ బ్రాహ్మణులు అసెంబ్లీ మెట్లు కూడా ఎక్కలేని స్థితిలా ఉన్నారని నాయీబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన సమస్యలు అనేకం పేరుకుపోయి ఉన్నాయని చట్టసభలలో వీరి సమస్యలను లేవనెత్తటానికి నాయీబ్రాహ్మణులకు ఎమ్మెల్సీ కేటాయించి రాజకీయ ప్రాతినిత్యం కల్పించాలని నరసింహారావు విజ్ఞప్తి చేశారు. ఆదాయం లేని రోజుల్లో ఈ సమాజానికి క్షవర సేవలు అందిస్తే నేడు కార్పొరేట్ శక్తులు సెలూన్ రంగంలో వచ్చి నాయీబ్రాహ్మణ వృత్తిదారుల కడుపులో కొడుతున్నారని కార్పొరేట్ శక్తులు రంగంలోకి రాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా బార్బర్ షాపులకు వాయిద్య కళాకారులకు సబ్సిడీతో కూడిన రుణాలను అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. నాయీబ్రాహ్మణ మీద హత్యలు దాడులు అత్యాచార యత్నాలు అధికమవుతున్న దృష్ట్యా నాయి బ్రాహ్మణులకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో నాయీబ్రాహ్మణ జేఏసీ గుంటూరు జిల్లా అధ్యక్షులు కోడూరు అంకమ్మరావు గుంటూరు అర్బన్ కమిటీ జేఏసీ ఉపాధ్యక్షులు ఎంవీఎస్ సుబ్బారావు సౌందర్య శాలల సంక్షేమ విభాగం గుంటూరు అర్బన్ కమిటీ అధ్యక్షులు జి భాస్కర్ ఆర్గనైజర్ కే బతేశ్వరరావు ఉన్నారు.

# బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ

**గుంటూరు, 10 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బ్రాడీపేట 6/2 శ్రీ మేధా కళాశాలలో వందలాది మంది విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ పివిఎన్ మాధవ్ ఏబీవీపీ విద్యార్థి దశ నుండి రాజకీయాల్లో ఉన్న విలువలతో కూడిన కుటుంబం నుండి వచ్చిన మంచి వ్యక్తి అని అలాంటి మంచి వ్యక్తి జన్మదిన వేడుకలు నేడు గుంటూరులో జరుపుకోవటం మంచి శుభ పరిమాణం అని ముఖ్యంగా విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని కూటమి ప్రభుత్వం భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని మెరిట్ విద్యార్థులకు మంచి అవకాశాలు ఇచ్చే విధంగా రూపకల్పన చేస్తుందని ఈ దేశ భవిష్యత్తు అంతా విద్యార్థుల చేతుల్లో ఉందని కొల్లూరు జయప్రకాశ్ నారాయణ గారు ప్రసంగించారు.

**కార్యనిర్వకులు దర్శనపు శ్రీనివాస్ మాట్లాడుతూ** పివిఎన్ మాధవ్ నాయకత్వంలో నేను ఆయన టీం లో ఉండటం ఎంతో సంతోషమని ఆయన మరింత ఉన్నతమైన స్థానంలో ఉండి రాజకీయంగా



ఎదగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు నేడు ఆయన పుట్టినరోజు సందర్భంగా వందలాది మంది విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశానని దర్శనపు శ్రీనివాస్ మీడియాకు తెలిపారు.

**జిల్లా అధ్యక్షులు చెరుకూరు తిరుపతిరావు మాట్లాడుతూ** పివిఎన్



మాధవ్ తో కలిసి పని చేయటం చాలా సంతోషంగా ఉందని భారతీయ జనతా పార్టీ కోసం ఆయన చేస్తున్న కృషిని జిల్లాలో మరింత వేగంగా తీసుకెళ్తున్నట్లు నేడు గుంటూరు జిల్లాలో ఘనంగా ఆయన జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషమని మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు పాలపాటి రవికుమార్, జిల్లా జనరల్ సెక్రెటరీ బజరంగ్ రామకృష్ణ, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెలుగులేటి గంగాధర్, స్థానిక బిజెపి మండల అధ్యక్షులు బెహరా గాయత్రి కుమార్ గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐసీసీపై మండిపడుతున్న చిన్న జట్లు.. అసలేమిటీ వరల్డ్ కప్ ఫార్మాట్ వివాదం?




అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తీసుకున్న ఒక అనూహ్య నిర్ణయం క్రికెట్ ప్రపంచంలో తీవ్ర దుమారం రేపుతోంది. పురుషుల వన్డే ప్రపంచకప్ క్వాలిఫికేషన్ ప్రక్రియలో, టోర్నమెంట్ ఫార్మాట్‌లో ఆకస్మికంగా మార్పులు చేయడంపై స్కాట్లాండ్, నెదర్లాండ్స్ క్రికెట్ బోర్డులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఇది అసోసియేట్ దేశాల (చిన్న జట్లు) క్రికెట్ అభివృద్ధికి పెద్ద దెబ్బ అని, ప్రపంచవ్యాప్తంగా ఆటను విస్తరించే ప్రయత్నాలకు ఇది గొడ్డలిపెట్టు అని హెచ్చరించాయి.

## ఏమిటీ కొత్త మార్పులు?

గత జులైలో ఎడిన్‌బర్గ్‌లో జరిగిన ఐసీసీ వార్షిక సమావేశం తర్వాత ఈ మార్పులను ప్రకటించారు. వాస్తవానికి, ఈ టోర్నమెంట్‌లో 14 జట్లు పాల్గొనాలి. వాటిని ఏడేసి జట్లుగా రెండు గ్రూపులుగా విభజించి, ఆ తర్వాత 'సూపర్ సిక్స్' దశ నిర్వహించాల్సి ఉంది. కానీ, ఐసీసీ ఇప్పుడు 'సూపర్ సిరీస్', 'సూపర్ 7' అనే కొత్త దశలను ప్రవేశపెట్టింది. ఈ కొత్త విధానం ప్రకారం, క్వాలిఫయింగ్ రౌండ్‌లో చివరి మూడు స్థానాల్లో (12, 13, 14) నిలిచిన జట్లు మొదట 'సూపర్ సిరీస్' ఆడతాయి. ఇందులో గెలిచిన ఒక్క జట్టు మాత్రమే తర్వాతి దశకు అర్హత సాధిస్తుంది. ఆ తర్వాత, టాప్ 11 జట్లతో కలిసి మొత్తం 12 జట్లను ఆరేసి చొప్పున రెండు గ్రూపులుగా విభజిస్తారు. ప్రతి గ్రూప్ నుంచి టాప్ 3 జట్లతో పాటు, ఆ తర్వాత ఉత్తమ ప్రదర్శన కనబరిచిన మరో జట్టుతో కలిపి మొత్తం ఏడు జట్లు 'సూపర్ 7' దశలో ఆడతాయి. ఈ ఏడు జట్ల మధ్య జరిగే రౌండ్ రాబిన్ మ్యాచ్‌ల ఆధారంగా సెమీ ఫైనలిస్టులను నిర్ణయిస్తారు.

## చిన్న జట్లకు నష్టమా?

ఈ మార్పుల వల్ల అసోసియేట్ దేశాలు తీవ్రంగా నష్టపోతాయని స్కాట్లాండ్, నెదర్లాండ్స్ బోర్డులు ఆందోళన వ్యక్తం చేశాయి. టోర్నమెంట్ ప్రారంభానికి కేవలం 18 నెలల ముందు ఇలాంటి కీలక మార్పులు చేయడం దారుణమని సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి. ముఖ్యంగా పరిమిత వనరులతో నడిచే చిన్న దేశాలపై ఇది పెను భారం మోపుతుంది. ఏళ్ల తరబడి ఒకే క్వాలిఫికేషన్ విధానం ఉంటుందని నమ్మి, అందుకు అనుగుణంగా ప్రణాళికలు, శిక్షణ, ఆర్థిక ఏర్పాట్లు చేసుకున్న జట్లకు ఈ ఆకస్మిక మార్పులు కోలుకోలేని దెబ్బ. వారి ప్రణాళికలన్నీ తలకిందులవుతాయి. కొత్త ఫార్మాట్‌కు అలవాటుపడటానికి, వ్యూహాలు మార్చుకోవడానికి సమయం ఉండదు. ఇది వారిపై అదనపు ఆర్థిక, నిర్వహణ ఒత్తిడిని పెంచుతుంది. ప్రపంచకప్‌లో ఆడే అవకాశం వస్తేనే స్పాన్సర్లు, ప్రభుత్వాల నుంచి నిధులు, యువ ఆటగాళ్లలో స్ఫూర్తి వస్తాయి. కానీ, అర్హత సాధించే మార్గాన్ని ఇంత కఠినతరం చేస్తే, ఆ దేశాల్లో క్రికెట్ అభివృద్ధి కుంటుపడుతుంది.

## ఐసీసీ తీరుపై తీవ్ర విమర్శలు

"క్రికెట్‌ను ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలని చెబుతూనే, వర్ధమాన దేశాలకు అవకాశాలు తగ్గించడం తప్పుడు సంకేతాలు పంపుతుంది. కనీసం మాతో చర్చించకుండా, మా అభిప్రాయాలు తీసుకోకుండా ఇంత పెద్ద నిర్ణయం ఎలా తీసుకుంటారు?" అని బోర్డులు ప్రశ్నించాయి. ఈ నిర్ణయాల వెనుక పారదర్శకత లోపించిందని, ఇది అంతర్జాతీయ క్రికెట్ సమగ్రతను దెబ్బతీస్తుందని ఆరోపించాయి. ఈ మార్పుల గురించి ఎడిన్‌బర్గ్ సమావేశంలో తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని, ఇది తమకు పిడుగుపాటులాంటి వార్త అని ఓ అసోసియేట్ దేశ అధికారి తెలిపారు.

మార్పుల ప్రకటన తర్వాత ఐసీసీతో రెండుసార్లు సమావేశమైనా, లిఖితపూర్వకంగా ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని, రెండు వారాలుగా ఐసీసీ నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం నిరాశపరిచిందని, ఇది తమను అగౌరవపరచడమేనని ఆవేదన వ్యక్తం చేశాయి. గతంలో అసోసియేట్ దేశాలు పెద్ద జట్లను ఓడించి సృష్టించిన సంచలనాలు టోర్నమెంట్‌కే వన్నె తెచ్చాయని గుర్తుచేశాయి. ఆటలో ప్రతిభే గెలవాలనే సూత్రానికి ఈ మార్పులు విరుద్ధమని పేర్కొన్నాయి. ఐసీసీ వెంటనే ఈ విషయంపై అసోసియేట్ సభ్యులతో చర్చలు జరిపి, ప్రపంచ క్రికెట్ ప్రయోజనాలను కాపాడాలని ఆ బోర్డులు డిమాండ్ చేశాయి.

# 17 కిలోలు తగ్గాడు.. కశ్మీర్‌లో కఠోర సాధన..

### సర్ఫరాజ్ పునరాగమనానికి ఇదే కారణం!



టీమిండియాలో చోటు దక్కించుకోవాలంటే ప్రతిభ ఉంటే సరిపోదు. అవకాశాలు వచ్చినప్పుడు సత్తా చూపాలి. అదే సమయంలో ఫిట్‌నెస్, ఆటలో మెరుగుదలతో సెలెక్టర్ల నమ్మకాన్ని గెలవాలి. గత ఏడాదిన్నరగా సర్ఫరాజ్ ఖాన్ అదే పనిలో ఉన్నాడు. ఏకంగా 17 కిలోల బరువు తగ్గాడు. కశ్మీర్‌కు వెళ్లి ప్రత్యేకంగా సాధన చేశాడు. స్పిన్‌ను ఎదుర్కొనేందుకు గంటల తరబడి బ్యాటింగ్ చేశాడు. ఫలితంగా రెండేళ్ల తర్వాత భారత టెస్టు జట్టులోకి తిరిగొచ్చాడు. సాయిసుదర్శన్ గాయపడటంతో సర్ఫరాజ్‌కు మరో అవకాశం తలుపుతట్టింది. ఆగస్టు 15 నుంచి శ్రీలంకతో జరిగే రెండు టెస్టుల సిరీస్‌కు అతడిని ఎంపిక చేశారు. న్యూజిలాండ్‌తో 2024లో జరిగిన సిరీస్‌లో వరుసగా నాలుగు ఇన్నింగ్స్‌ల్లో విఫలమైన తర్వాత సర్ఫరాజ్ జట్టుకు దూరమయ్యాడు.

## పట్టుదలతో సాధన

అవకాశం కోసం ఎదురుచూస్తూనే తన లోపాలపై దృష్టి పెట్టాడు సర్ఫరాజ్. గత ఏడాదిన్నరలో 17 కిలోలు తగ్గాడు. ముంబయిలో వర్షాల కారణంగా సాధనకు ఇబ్బంది రావడంతో కశ్మీర్‌లోని షేర్-ఏ-కశ్మీర్ స్టేడియంలో గంటల తరబడి బ్యాటింగ్ సాధన చేశాడు. నెట్ బౌలర్లతో పాటు కశ్మీర్ ఆటగాళ్ల బౌలింగ్‌ను ఎదుర్కొన్నాడు. ముంబయిలోనూ సాధన ఆపలేదు. బీకేసీలోని ఎంసీఏ ఇండోర్ కేంద్రంలో ఆస్ట్రో టర్ఫ్‌పై బ్యాటింగ్ చేశాడు. కుర్లాలోని ప్రైవేట్ మైదానాల్లో ఎర్ర మట్టితో కూడిన పిచ్‌లపై సాధన చేశాడు. ముఖ్యంగా స్పిన్‌ను ఎదుర్కొనేందుకు తన ఆటను పదును పెట్టుకున్నాడు.

## స్పిన్ అంటే సర్ఫరాజ్‌కు ఇష్టం

ప్రస్తుతం భారత జట్టులో స్పిన్‌ను బాగా ఆడే బ్యాటర్లలో సర్ఫరాజ్ ఒకడిగా భావిస్తున్నారు. సాధారణ స్వీప్‌తో పాటు రివర్స్ స్వీప్‌ను సమర్థంగా ఆడగలడు. శ్రీలంక పిచ్‌లపై స్పిన్నర్లను ఎదుర్కోవడంలో ఈ నైపుణ్యం అతడికి ఉపయోగపడే అవకాశం ఉంది. ఇటీవల ఇంగ్లాండ్ లయన్స్‌పై భారత్-ఏ తరఫున 92 పరుగులు చేశాడు. బెక్హామ్‌లో జరిగిన ఇంట్రా-స్క్వాడ్ మ్యాచ్‌లోనూ సెంచరీ సాధించాడు. ఇప్పుడు జట్టులోకి వచ్చిన సర్ఫరాజ్‌కు తనను తాను నిరూపించుకునే మరో పెద్ద అవకాశం దక్కింది.

# టీమిండియాలో చోటు కావాలంటే ఇదొక్కటే చేయి..

### షమీకి జహీర్ ఖాన్ సూచన!





టీమిండియా సీనియర్ పేసర్ మహ్మద్ షమీకి మరోసారి నిరాశ ఎదురైంది. గాయాల కారణంగా పలువురు ఆటగాళ్లు జట్టుకు దూరమవుతున్నా.. 2027 వన్డే ప్రపంచకప్ సన్నాహకాలు మొదలైనప్పటికీ.. షమీ పేరు సెలెక్షన్ చర్చల్లో కనిపించడం లేదు. ఈ పరిస్థితిపై భారత మాజీ పేసర్ జహీర్ ఖాన్ స్పందించాడు. జట్టులోకి రావాలనుకుంటే షమీ తన చేతిలో ఉన్న పనిపైనే దృష్టి పెట్టాలని సూచించాడు. "ముందుకు ఎలా వెళ్లాలనేది షమీ నిర్ణయమే. మ్యాచ్‌లు ఆడుతూ బాగా రాణిస్తే జాతీయ జట్టుకు అందుబాటులో ఉన్నట్టే. ప్రస్తుతం జట్టు ఆలోచన మరోలా ఉండొచ్చు. కానీ ఆటగాడిగా మన ఆలోచన, మనం జట్టుకు ఎలా ఉపయోగపడగలమన్నది ముఖ్యం. షమీ ఇప్పుడు చేస్తున్నదే కొనసాగించాలి. మ్యాచ్‌లు ఆడటం, రాణించడం చాలా ముఖ్యం" అని జహీర్ చెప్పాడు. టీమిండియాలో పెరుగుతున్న గాయాలపైనా జహీర్ స్పందించాడు. జస్‌ప్రీత్ బుమ్రా వరుస సిరీస్‌లకు ఫిట్‌గా ఉండలేకపోతుండగా.. వాషింగ్టన్ సుందర్, సాయి సుదర్శన్, రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్య వంటి ఆటగాళ్లు కూడా గాయాలతో ఇబ్బంది పడుతున్నారు. అయితే గాయాలు ఆటలో భాగమేనని జహీర్ అన్నాడు. ఆటగాళ్ల పని భారం తగ్గించడం అవసరమే అయినా.. పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించాడు. ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్ గాయపడినప్పుడు తన చేతిలో ఉన్న విషయాలపై నియంత్రణ సాధించడం చాలా ముఖ్యమని చెప్పాడు. గాయానికి అసలు కారణం ఏంటో తెలుసుకున్న తర్వాతే ముందుకు వెళ్లాలని సూచించాడు.



# టోబీ అల్బర్ట్ సిక్సర్ల విధ్వంసం

ఇంగ్లాండ్‌లో జరుగుతున్న మెట్రో బ్యాంక్ వన్డే కప్‌లో హాంప్‌షైర్ బ్యాటర్ టోబీ అల్బర్ట్ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో సంచలనం సృష్టించాడు. మైదానంలో నాన్‌స్టాప్‌గా విరుచుకుపడిన అతను వరుసగా 6 బంతుల్లో 6 సిక్సర్లు బాది క్రికెట్ ప్రపంచం దృష్టిని తనవైపు తిప్పుకున్నాడు. 21 పరుగుల వద్ద క్యాచ్ డ్రాప్ అయి లభించిన అవకాశాన్ని చక్కగా ఉపయోగించుకుని కేవలం 37 బంతుల్లోనే 86 పరుగుల నాటౌట్ ఇన్నింగ్స్ ఆడి హాంప్‌షైర్ జట్టుకు భారీ స్కోరు అందించాడు.క్రికెట్ చరిత్రలో హర్షెల్ గిబ్స్ (2007 వన్డే వరల్డ్ కప్), యువరాజ్ సింగ్ (2007 టీ20 వరల్డ్ కప్) ఒకే ఓవర్లో 6 సిక్సర్లు కొట్టి రికార్డు సృష్టించారు. అయితే టోబీ అల్బర్ట్ రికార్డు కాస్త భిన్నమైనది. ఇతను ఒకే ఓవర్లో కాకుండా రెండు వేర్వేరు ఓవర్లలో కలిపి ఈ వరుస 6 సిక్సర్ల ఘనతను సాధించాడు. మొదట నాంటెస్ ఓస్థుయిజెన్ వేసిన ఓవర్ చివరి రెండు బంతులను సిక్సర్లుగా మలిచాడు. ఆ తర్వాత ఓలీ కిర్లీ వేసిన తదుపరి ఓవర్లోని చివరి 4 బంతులను వరుసగా సిక్సర్లుగా మలచి వరుసగా 6 బంతుల్లో 6 సిక్సర్ల మార్కును అందుకున్నాడు. టోబీ అల్బర్ట్ 21 పరుగుల వద్ద ఉన్నప్పుడు ససెక్స్ ఫీల్డర్లు అతనికి ఒక సులువైన క్యాచ్‌ను నేలపాలు చేసి లైఫ్ లైన్ ఇచ్చారు.

అక్కడి నుంచి గేర్ మార్చిన టోబీ, మైదానం నలుమూలలా బౌండరీల వర్షం కురిపించాడు. కేవలం 37 బంతుల్లో 8 సిక్సర్లు, 5 ఫోర్ల సాయంతో 86 పరుగులు సాధించి నాటౌట్‌గా నిలిచాడు. టోబీ అల్బర్ట్ కంటే ముందు హాంప్‌షైర్ ఓపెనర్లు అలీ ఓర్ (105), బెన్ మేస్ (109) కూడా అద్భుతమైన సెంచరీలతో రాణించారు. ఈ ముగ్గురు బ్యాటర్ల తుఫాను ఇన్నింగ్స్‌ల పుణ్యమా అని హాంప్‌షైర్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 383 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. అనంతరం 384 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ససెక్స్ జట్టు, హాంప్‌షైర్ బౌలర్ల ధాటికి తట్టుకోలేక 332 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో హాంప్‌షైర్ జట్టు మ్యాచ్‌ను కైవసం చేసుకుంది.



# వారణాసి హన్మంతుడిగా రామ్‌చరణ్ ?

దర్శకధీరుడు రాజమౌళి, సూపర్‌స్టార్ మహేశ్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి'. 'ఆర్ఆర్ఆర్'తో అంతర్జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించిన తర్వాత రాజమౌళి రూపొందిస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. అందుకు తగ్గట్టుగానే సినిమా నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికరమైన మల్టీస్టారర్ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. మహేశ్‌బాబు కెరీర్‌లో 29వ చిత్రంగా రూపొందుతున్న 'వారణాసి'లో గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. భారీ స్థాయిలో అడ్వెంచర్, యాక్షన్ అంశాలతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో పలు కాలాలను, విభిన్న ప్రపంచాలను కలిపి రాజమౌళి సరికొత్త అనుభూతిని అందించబోతున్నట్లు ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. 'వారణాసి' కథలో త్రేతాయుగానికి సంబంధించిన కీలకమైన ఎపిసోడ్ ఉంటుందని, ఆ భాగంలో మహేశ్‌బాబు శ్రీరాముడి పాత్రలో కనిపించనున్నారని ఇప్పటికే వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు మరో ఆసక్తికరమైన అంశం తెరపైకి వచ్చింది. శ్రీరాముడి పాత్రలో మహేశ్‌బాబు కనిపించే ఎపిసోడ్‌లో హనుమంతుడిగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించనున్నారనే ప్రచారం సినీ వర్గాల్లో జోరుగా సాగుతోంది. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. మొదట హనుమంతుడి పాత్ర కోసం మరో నటుడి పేరు వినిపించినప్పటికీ, ఈ పాత్రకు కావాల్సిన పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, బాడీ లాంగ్వేజ్ దృష్ట్యా రామ్ చరణ్ అయితే మరింత ప్రభావవంతంగా ఉంటుందని రాజమౌళి భావిస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. 'ఆర్ఆర్ఆర్'లో అల్లూరి సీతారామరాజుగా చరణ్‌ను అద్భుతంగా ఆవిష్కరించిన రాజమౌళి.. క్లైమాక్స్‌లో ఆయనను రాముడి రూపంలో చూపించిన విధానం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఇప్పుడు అదే దర్శకుడు 'వారణాసి'లో చరణ్‌ను హనుమంతుడి పాత్రలో చూపిస్తే అది సినిమాకే ప్రత్యేక ఆకర్షణగా మారుతుందని అభిమానులు భావిస్తున్నారు.




# ప్రమోషన్ భయంలో లేడీ సూపర్ స్టార్!

లేడీ సూపర్ స్టార్ గా తనకంటూ ప్రత్యేకమైన సామ్రాజ్యాన్ని సృష్టించుకున్న నటి నయనతార గురించి చెప్పాల్సిన పనిలేదు. గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా లేడీ ఓరియంటెడ్ చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించిన నయన్ ఇండస్ట్రీలో విభిన్నమైన ట్రెండ్‌ను ఫాలో అయ్యేవారు. సినిమా షూటింగ్ పూర్తి కాగానే ప్రమోషన్ కార్యక్రమాలకు, ఇంటర్వ్యూలకు దూరంగా ఉండటం అమ్మడి నైజం. అయితే కాలం మారుతున్న కొద్దీ చిత్ర పరిశ్రమలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నయనతార పద్ధతిని పూర్తిగా మార్చుకుంటున్నారు.


ఒకప్పుడు సినిమా ఎంత పెద్దదైనా? ఎలాంటి క్రేజీ ప్రాజెక్ట్ అయినా? నయనతార మాత్రం ప్రమోషన్లకు ఎప్పుడూ హాజరయ్యే వారు కాదు. రిలీజ్ పై నమ్మకంత్‌ఓ ప్రమోషనల్ ఈవెంట్లలో పాల్గొనకుండానే తన సినిమాలను విజయాల బాట పట్టించారు. కానీ ఇటీవలి కాలంలో ట్రెండ్ పూర్తిగా మారిపోయింది. తాజాగా -మన శంకరవరప్రసాద్ గారు- కోసం అమ్మడు నేరుగా కాకపోయినా ప్రత్యేకంగా ప్రమోషనల్ వీడియోలు చేసి చిత్ర యూనిట్‌కు తన వంతు సహకారం అందించారు. ప్రేక్షకులను థియేటర్ల వైపు రప్పించడంలో ఆ వీడియోలు కీలక పాత్ర పోషించాన్నది కాదనలేని నిజం.

ఈ మార్పులో భాగంగానే తాజాగా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న -టాక్సిక్- చిత్రానికి సంబంధించిన లైవ్ ఈవెంట్‌కు నయన్ స్వయంగా హాజరై ఆశ్చర్యపరిచారు. యష్ హీరోగా గీతు మోహన్ దాస్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న భారీ చిత్ర వేడుకలో నయనతార పాల్గొనడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇన్నాళ్లు ప్రమోషన్లకు దూరంగా ఉన్న అమ్మడు ఇప్పుడిలా నేరుగా లైవ్ ఈవెంట్లలో కనిపించడంతో అభిమానులు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నయన్ లో వస్తోన్న సానుకూల మార్పు సినిమాకు మరింత హైప్‌ను తీసుకొస్తుంది. దీంతో ఇతర సినిమాల విషయంలో కూడా నయనతార ఇంతే పాజిటివ్ గా ఉంటుందని అభిమానులు ఆశీస్తున్నారు.

# కపాలిలో హన్సిక ఫస్ట్ లుక్ విడుదల



నారా రోహిత్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కపాలి'. పోలీస్ బ్యాక్‌డ్రాప్‌తో సాగే డిఫరెంట్ సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌గా ఈ సినిమాను దర్శకుడు రామ్ గన్ని రూపొందిస్తున్నారు. ఇందులో హన్సిక మోత్వాని కథానాయికగా నటిస్తోంది. విభిన్నమైన కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ఆసక్తి నెలకొనగా.. తాజాగా హన్సిక పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఆమె ఫస్ట్ లుక్ మరింత క్యూరియాసిటీని పెంచింది. మేకర్స్ విడుదల చేసిన ఫస్ట్ లుక్‌ను ఎంతో క్రియేటివ్‌గా డిజైన్ చేశారు. హన్సిక ముఖాన్ని బ్లాక్ అండ్ వైట్ హ్యాండ్ స్కెచ్ తరహాలో చూపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్, సీరియస్ లుక్ చూస్తుంటే సినిమాలో ఆమె పాత్రకు చాలా ప్రాధాన్యత ఉన్నట్లు అనిపిస్తోంది. సాధారణమైన దుస్తులతో, మెడలో చిన్న చైన్‌తో కనిపిస్తున్న హన్సిక చూపుల్లో ఏదో తెలియని రహస్యం దాగి ఉన్నట్లుగా పోస్టర్‌ను రూపొందించారు. హన్సిక ముఖంతో పాటు పోస్టర్ బ్యాక్‌గ్రౌండ్‌లో కనిపించే అంశాలు కూడా సినిమా కథపై ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రాచీన కాలానికి చెందినట్లుగా కనిపించే కొన్ని గుర్తులు, వింతైన సింబల్స్ పోస్టర్ చుట్టూ కనిపిస్తున్నాయి. మరోవైపు చీకటి అడవిలో భారీ చెట్ల మధ్య నుంచి సూర్యకాంతి ప్రసరించేలా రూపొందించిన విజువల్ కూడా ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా అడవిలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తి నీడ పోస్టర్‌లో మరింత సస్పెన్స్‌ను క్రియేట్ చేస్తోంది. దీంతో 'కపాలి' కేవలం సాధారణ హారర్ కథ కాకుండా.. మిస్టరీ, సైకాలజీ, సస్పెన్స్ అంశాలతో కూడిన డార్క్ థ్రిల్లర్‌గా ఉండబోతుందా అనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. సాధారణంగా కనిపించే దెయ్యాలు, భయపెట్టే సన్నివేశాలకే పరిమితం కాకుండా.. అంతుచిక్కని చీకటి ప్రపంచంలోకి ప్రేక్షకులను తీసుకెళ్లేలా 'కపాలి' కథ ఉండబోతున్నట్లు ఫస్ట్ లుక్ చూస్తే అర్థమవుతోంది. కనిపించని శక్తులు, పురాతన గుర్తులు, మిస్టరీ అంశాల చుట్టూ కథ నడుస్తుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కళ్యాణ చక్రవర్తి మంథినా, భాను కిరణ్ ప్రతాప నిర్మాతలుగా వ్యవహరిస్తుండగా.. విజయ్ కృష్ణ లింగమనేని ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. విజువల్‌గా కూడా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేలా సినిమాను రూపొందిస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది.




# ఇంద్రపుత్రగా కిరణ్ అబ్బవరం

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకెళ్తున్నారు. ఇటీవల ఆయన నటించిన 'చెన్నై లవ్ స్టోరీ' ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి రెస్పాన్స్ అందుకోవడంతో పాటు బాక్సాఫీస్ వద్ద కూడా సత్తా చాటుతోంది. ఈ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న కిరణ్.. మరోవైపు భారీ స్థాయిలో తెరకెక్కనున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కిరణ్ అబ్బవరం ప్రముఖ నిర్మాత ప్రేరణ అరోరా, జీ స్టూడియోస్ భాగస్వామ్యంతో ఓ భారీ బ్జడెట్ మైథలాజికల్ సినిమాలో నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కీలక వివరాలను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి 'ఇంద్రపుత్ర' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. టైటిల్‌ను అధికారికంగా ప్రకటిస్తూ చిత్ర బృందం ఆసక్తిని పెంచింది. పేరు చూస్తేనే ఇది పురాణ, ఇతిహాస నేపథ్యంతో రూపొందనున్న భారీ చిత్రమనే విషయం స్పష్టమవుతోంది. ఈ సినిమాతో శ్రీకాంత్ పుప్పాల దర్శకుడిగా పరిచయం కానున్నారు. ఆయన గతంలో 'కాంతార చాప్టర్ 1' చిత్రానికి ఫస్ట్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఆ అనుభవాన్ని ఇప్పుడు తన తొలి దర్శకత్వ చిత్రానికి ఉపయోగించుకోనున్నారు. భారీ విజువల్స్, పురాణ నేపథ్యం, విభిన్నమైన కథాంశంతో ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో రూపొందించేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. 'ఇంద్రపుత్ర' రెగ్యులర్ షూటింగ్‌ను అక్టోబర్‌లో ప్రారంభించనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌ను పలు భాషల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ సినిమా కేవలం ఒక కథతో ముగిసిపోయే ప్రాజెక్ట్ కాదని తెలుస్తోంది. మేకర్స్ రూపొందించనున్న మైథలాజికల్ యూనివర్స్‌లో 'ఇంద్రపుత్ర' మొదటి అధ్యాయంగా ఉండబోతున్నట్లు సమాచారం. దీంతో ఈ సినిమా తర్వాత ఇదే ప్రపంచంలో మరిన్ని కథలు, పాత్రలతో సినిమాలు తెరకెక్కించే అవకాశం ఉంది. ఈ చిత్రాన్ని ప్రేరణ అరోరా, జీ స్టూడియోస్‌తో కలిసి నిర్మాణ బృందం భారీ స్థాయిలో రూపొందిస్తోంది. కీర్తన్ సహ నిర్మాతగా వ్యవహరించనున్నారు. ప్రస్తుతం కథ, ప్రీ-ప్రొడక్షన్ పనులను పూర్తి చేసే దిశగా చిత్ర బృందం ముందుకు సాగుతోంది.



# మరింత ఫిట్‌గా కావ్య థాపర్

తెలుగు చిత్రసీమలో తన అందం, అభినయంతో ఆకట్టుకున్న కథానాయిక కావ్య థాపర్ తాజాగా షేర్ చేసిన ఫోటోలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. కెరీర్ ప్రారంభంలో కాస్త బొద్దుగా కనిపించిన ఈ బ్యూటీ, ఇప్పుడు బరువు తగ్గి ఎంతో సన్నగా, ఫిట్‌గా మారిపోయింది. ఆమె కొత్త మేకోవర్ చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. ఎంతో కాన్ఫిడెంట్‌గా స్టైలిష్ డ్రెస్సుల్లో ఆమె దిగిన ఫోటోషూట్ పిక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. తాజా ఫోటోషూట్‌లో కావ్య థాపర్ ఎంతో చిక్ అండ్ స్టైలిష్ లుక్‌లో కనిపిస్తున్నారు. ప్రింటెడ్ బ్లూ మ్యాక్సీ డ్రెస్‌తో పాటు వేరొక పిక్‌లో ఫ్లోరల్ క్రాప్ టాప్, హై-స్లిట్ స్కర్ట్ ధరించి ఎంతో గ్లామరస్‌గా మెరిసిపోయారు. పర్ఫెక్ట్ ఫిట్‌నెస్‌తో పాటు గోల్డ్ బ్యాంగిల్స్, హై హీల్స్ జతచేసి ఇచ్చిన ఫ్యాషన్ పోజులు ఆమెలోని కొత్త ఉత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని స్పష్టంగా చూపుతున్నాయి. ఈ న్యూ లుక్ నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. 2024లో వచ్చిన 'విశ్వం' సినిమా తర్వాత కావ్య థాపర్ నటించిన లేటెస్ట్ చిత్రం 'నేను రెడీ'. ఈ సినిమా ఆగస్టు 28న విడుదల కాబోతుండటంతో, ఆమె ప్రమోషన్ కార్యక్రమాల్లో జోరుగా పాల్గొంటున్నారు. ఈ ఈవెంట్లకు హాజరైన కావ్యను చూసిన ఫ్యాన్స్ ఒక్కసారిగా షాక్ అయ్యారు. గతంతో పోలిస్తే మరింత స్లిమ్‌గా, మునుపెన్నడూ లేనంత గ్లామరస్‌గా కనిపిస్తూ అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంటున్నారు.

PRINTED, PUBLISHED & OWNED By Rolla Raghunath Reddy, PRINTED at Teja Cards & Stationery (Printing & Stationery Supplyers) #78-1-26, Thunnuguntla Vari Street Lalapeta, Guntur - 522001.
EDITOR : Rolla Raghunath Reddy, #4-6-13, Library Road, Koritipadu 1st Lane, Near RCM School, Chandramoulinagar Guntur - 522007. Andhra Pradesh. E-mail: bharathprathinidhi@gmail.com Phone No: 8121214342